Visakha
Samacharam
MINI
FUNCTION HALL
100 Seating
Call : 93939 49345

VISAKHA SAMACHARAM TELUGU DAILY: VISAKHAPATNAM

Postal Registration No. VSP / 96/ 2024 - 26.
visit: www.visakhasamacharam.com

విశాఖ సమాచారము

WANTED
Office Assistant-1
Jr. Accountant-1
For an Audit Firm
at Seethammadhara
Call : 95334 94102

RNI No.52722/90 సంపుటి : 34 సంచిక : 130 విశాఖపట్నం, 29 ఫిబ్రవరి 2024 గురువారం E-mail : vspnews@gmail.com, పేజీలు : 8 వెల : రూ.2.00

ప్రధాని వృద్ధుల ఆసరా

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు సహకారంతో రెండోవ రోజు కార్యక్రమం సైలడ పైడితల్లి నాయుడు కల్యాణ మండపం 35వ వార్డు విశాఖ దక్షిణ నియోజకవర్గంలో జరిగింది.

ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన రాజ్యసభ సభ్యులు జీవీఎల్ నరసింహారావు కార్యక్రమంలో పాల్గొన్న వయో శ్రీ (వృద్ధులను) పేరుపేరునా కలిసి వారి ఆరోగ్య సమస్యలపై ఆరా తీశారు.

100 సంవత్సరాలు, 96 సంవత్సరాలు, 80 సంవత్సరాలు పైబడిన అనేకమంది వయో శ్రీలు (వృద్ధులు) ముఖ్యంగా ఎనికిడి లోపంతో బాధపడుతున్నారని తెలియజేశారు.

దానికి స్పందించిన జీవీఎల్ ఈ పథకంలో ఎనికిడి యంత్రాలు కళ్ళజోళ్ళు, కృత్రిమ దంతాలు, వీల్‌చైర్లు, నడుము బెల్టులు, ఊత కర్రలు, మొదలగునవి వారి అవసరం నిమిత్తము పేరు నమోదు చేసుకొని అతి తొందరలో ఇంకొక కార్యక్రమం ద్వారా అందజేయడం జరుగుతుందని అన్నారు.

ప్రధానమంత్రి ప్రవేశపెట్టిన ఈ పథకము గురించి ప్రజలందరికీ తెలిజేయవలసిన అవసరము ఉన్నది కాబట్టి మీడియా మిత్రులు మరియు జిల్లా అధికారుల సహకారం కావాలని ఈ పథకం గురించి వివరంగా తెలియజేయాలని కోరారు.

ఈ కార్యక్రమంలో అధిక సంఖ్యలో వయోశ్రీలు పాల్గొన్నారు. ఫిబ్రవరి 27 వతేది నుంచి మార్చి 5 వరకు వయో శ్రీ యోజన పథకంను నగరములో ప్రతి నియోజకవర్గంలో నిర్వహిస్తామని వయో శ్రీలు వినియోగించుకోవాలని కోరారు.

ఈ కార్యక్రమంలో ప్రభుత్వ వయోవృద్ధుల దివ్యాంగుల అధికారి జే.మాధవి కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ మరియు 'అలిమ్ సంస్థ' ప్రతినిధులు సోమనాథ్, శ్రీరామ్, సోనాలి, జయచంద్ర, అంకిత్ మరియు బిజెపి నేతలు అత్తిలి శంకర్రావు, బొండల చిన్నారావు,

(మిగతా 2లో)

ఒడిశాలో రాజశ్యామల ఆలయం

జర్సుగూడలో ఆలయ నిర్మాణం
స్వరూపానందేంద్ర చేతులమీదుగా విగ్రహ ప్రతిష్ట

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఒడిశా రాష్ట్రం జర్సుగూడలో నూతనంగా రాజశ్యామల అమ్మవారి ఆలయాన్ని నిర్మించారు. అక్కడి ఎమ్మెల్యే దీపాలి ఆధ్వర్యంలో దివంగత నబా కిషోర్ దాస్ కుటుంబం నిర్మించిన ఆలయంలో బుధవారం ప్రతిష్టాపన మహోత్సవం జరిగింది. విశాఖ శారదా పీఠాధిపతులు స్వరూపానందేంద్ర స్వామి చేతులమీదుగా మీదుగా ప్రతిష్టాపనోత్సవాన్ని నిర్వహించారు. దీనికోసం స్వరూపానందేంద్ర స్వామి విశాఖ నుండి జర్సుగూడ వెళ్ళారు. మూడు రోజులపాటు ప్రతిష్టాపన ఉత్సవాలను నిర్వహించారు. జలాధివాసం అనంతరం రాజశ్యామల అమ్మవారి విగ్రహాన్ని శాస్త్రోక్తంగా ప్రతిష్టించారు. ఈ సందర్భంగా చేపట్టిన ప్రతిష్టా హోమాల పూర్ణాహుతిలో కూడా స్వరూపానందేంద్ర స్వామి పాల్గొన్నారు. ఆలయ నిర్మాణం మొత్తం విశాఖ శారదాపీఠం పర్యవేక్షణలోనే పూర్తయింది. రాజశ్యామల అమ్మవారి విగ్రహం తమిళనాడుకు చెందిన నిష్ణాతులైన శిల్పులు రూపొందించారు.

రెండు పథకాల నిధులు విడుదల చేసిన వైఎస్ జగన్

ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి వైఎస్సార్ రైతు భరోసా, వైఎస్సార్ సున్నా వడ్డీ పంట రుణాల పథకాల కింద నిధులను విడుదల చేశారు. తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో బటన్ నొక్కి, ఆయా నిధులను లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల్లోకి నేరుగా జమ చేశారు.

వరుసగా అయిదో సంవత్సరం, ఈ ఏడాది మూడో విడతగా రైతు భరోసా నిధులను విడుదల చేశారు. ఒక్కొక్కరికి 2,000 చొప్పున 53.58 లక్షల మంది రైతుల ఖాతాల్లో 1,078.36 కోట్ల రూపాయలను జమ చేశారు. వరుసగా నాలుగో ఏడాది సున్నా వడ్డీ పంట రుణాల కింద 10,78,615 మంది రైతులకు 215.98 కోట్ల రూపాయల వడ్డీ రాయితీ సొమ్మును విడుదల చేశారు.

ఈ సందర్భంగా జగన్ మాట్లాడారు. ఇప్పటివరకు రైతు భరోసా కింద 34,288 కోట్ల రూపాయలను చెల్లించామని గుర్తు చేశారు.

(మిగతా 2లో)

గిరిజనులంటే చంద్రబాబుకు ఎనలేని ప్రేమ

పాడేరు, (విశాఖ సమాచారమ్): గిరిజన ప్రాంతాల అభివృద్ధే చంద్రబాబు ధ్యేయమని, గిరిజన ప్రాంతాలపై చంద్రబాబుకు ఎనలేని ప్రేమాభిమానాలు ఉన్నాయని చంద్రబాబు సతీమణి నారా భువనేశ్వరి అన్నారు. 'నిజం గెలవాలి' పాడేరు నియోజకవర్గ పర్యటన సందర్భంగా పాడేరులోని గిరిజన మహిళలతో భువనేశ్వరి ముఖాముఖి కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా గిరిజనులను ఉద్దేశించి భువనేశ్వరి మాట్లాడుతూ గిరిజనులకు చంద్రబాబు పథకాలు తెస్తే జగన్ రద్దు చేశారు. గిరిజనులు అన్ని రంగాల్లో ముందుకు వెళ్లాలనే దూరదృష్టితో చంద్రబాబు అనేక పథకాలను ప్రవేశపెట్టి అమలు చేశారు. గిరిజనులు విదేశాల్లో చదువుకోవాలనే ఉద్దేశంతో ఎన్టీఆర్ విద్యోన్నతి పథకాన్ని అమలు చేశారు. గిరిజన గర్భిణీలు, బాలింతలకు గిరిగోరుముద్ద, చిన్నారులకు బాలామృతం పథకాలు అమలు చేశారు. పుట్టిన

(మిగతా 2లో)

ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు 93 రకాల బృందాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సార్వత్రిక ఎన్నికలను అత్యంత పారదర్శకంగా, సమర్థవంతంగా నిర్వహించేందుకు, ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు జిల్లా వ్యాప్తంగా 93 రకాల బృందాలను నియమించినట్లు జిల్లా కలెక్టర్ డా॥ఎ.మల్లికార్జున పేర్కొన్నారు. ఒక్కో అసెంబ్లీ నియోజకవర్గ పరిధిలో ఏడేసి బృందాలు పని చేస్తాయని వాటిలో ఎన్నికల వ్యయం, ఎంసీసీ అమలు, స్థూల, సూక్ష్మ స్థాయి పరిశీలనపరమైన అంశాలపై బృందాలు నిఘా ఉంచు తాయని తెలిపారు. బుధవారం తన ఛాంబర్లో రాజకీయ పార్టీల ప్రతినిధులతో సమావేశం నిర్వహించారు. జిల్లాలోని ఎన్నికల ప్రవర్తనా నియమావళి, ఓటర్ల జాబితా రూపకల్పన, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎన్నికల జాబితాను అత్యంత పారదర్శకంగా రూపొందించామని, రాజకీయ పార్టీలు, ప్రజల సహకారంతో ఎన్నికల ప్రక్రియను కూడా సమర్థంగా నిర్వహిస్తామని చెప్పారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు సలహాలు, సూచనలు అందజేయాలని ఈ సందర్భంగా కలెక్టర్ విజ్ఞప్తి చేశారు. నియోజకవర్గ స్థాయి సమావేశాల్లో కూడా భాగస్వామ్యం కావాలని సూచించారు.

22.01.2024న తుది జాబితా విడుదల చేసిన నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య 19,42,593గా ఉండని తదనంతరం చేపట్టిన మార్పులు, చేర్పుల ద్వారా 19,847 మంది ఓటర్లు కొత్తగా పెరిగారని కలెక్టర్ వివరించారు. 28.02.2024 నాటికి జిల్లాలో ఓటర్ల సంఖ్య

(మిగతా 2లో)

దక్షిణంలో వైసిపికి భారీ మెజార్టీ రావాలి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): దక్షిణం నియోజకవర్గంలో 60 శాతం ఓటింగ్ ఉన్నప్పటికీ అన్ని వర్గాల వారినీ ఆకర్షించే విధంగా పనిచేయాలని దక్షిణ నియోజకవర్గ వైసిపి నేతలకు ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ సూచించారు. ఆశీలు మెట్ట ఎమ్మెల్యే వాసుపల్లి కార్యాలయంలో బుధవారం దక్షిణం నియోజకవర్గం ముఖ్య నేతలతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ పలు సూచనలు చేస్తూ ప్రతి ఒక్కరూ డోర్ టు డోర్ వార్డు పర్యటన చేయాలని, అక్కడి లోపాలను సరిదిద్దాలని అన్నారు. వ్యతిరేకత ఉన్నచోట్ల కూడా వాటి మూలాలు తెలుసుకొని అక్కడి ఓట్లను కూడా ఆకర్షించాలన్నారు.

వార్డుకు 250 మంది పార్టీలో చేరే విధంగా యూత్‌ని, నూతనంగా నమోదు చేసుకున్న ఓటర్లను కలుపుకోవాలన్నారు. గతం కన్నా భారీ మెజార్టీతో వైసిపి జెండా దక్షిణంలో ఎగరవేయాలని పిలుపునిచ్చారు. లోపం ఉన్న ప్రాంతాలలో సరిచేయాలని, తన అవసరం ఉంటే నేరుగా తానే వస్తానని వెల్లడించారు. సమస్యలులేని దక్షిణ నియోజకవర్గంగా తీర్చిదిద్దడమే మన లక్ష్యమని తెలిపారు. ముఖ్యంగా ఓటు బ్యాంకింగ్ పెంచే విధంగా ప్రతి ఒక్కరూ కృషి చేయాలని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తక్షిణ నియోజకవర్గ కార్పొరేటర్లు, వైసీపీ వార్డు అధ్యక్షులు, జే సి ఎస్ మండల అధ్యక్షులు, ఆలయ చైర్మన్లు, డైరెక్టర్లు, ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం
దేవదాయ-ధర్మదాయ శాఖ
శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం
ఇంద్రకీలాద్రి, విజయవాడ.
అందరికీ
శుభ ఆహ్వానం

అవధాన సరస్వతీ పీఠాధీశ - బృహత్ ద్విసహస్రావధాని
బ్రహ్మశ్రీ డా॥ మాడుగుల నాగఫణి శర్మ వారిచే
శ్రీదుర్గా సౌందర్యలహరి మహాశతావధానం
ది.26.02.2024, సోమవారము నుండి ది.01.03.2024, శుక్రవారం వరకు
సమయం : ఉదయం 9 గంటల నుండి మధ్యాహ్నం 1 గంటల వరకు
మధ్యాహ్నం 3 గంటల నుండి రాత్రి 8 గంటల వరకు.
వేదిక : తుమ్మలపల్లి వారి క్షేత్రయ్య కళాక్షేత్రం, విజయవాడ.
సదా శ్రీదుర్గామల్లేశ్వర స్వామివార్ల సేవలో...
కర్నాటి రాంబాబు
చైర్మన్ పర్యవేక్షణ మండలి
కె.ఎస్.రామారావు
కార్యనిర్వహణాధికారి మరియు డిప్యూటీ కలెక్టర్

డి & ఓ ట్రేడ్ లైసెన్స్ గడువు నేటితో పూర్తి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): మహా విశాఖపట్నం నగర పాలక సంస్థ పరిధిలో వ్యాపారం నిర్వహించిన వారి డి & ఓ ట్రేడ్ లైసెన్సు గడువు నేటితో ముగుస్తుందని జీవీఎంసీ కమిషనర్ సీఎం సాయికాంత్ వర్మ బుధవారం పత్రిక ప్రకటన ద్వారా తెలియజేశారు. జీవీఎంసీ పరిధిలో ఉన్న వ్యాపారులు వారి వ్యాపారానికి సంబంధించిన ట్రేడ్ లైసెన్స్‌లను ఫిబ్రవరి 29 సాయంత్రం 4.00 గంటలలోగా పునరుద్ధరణ చేయించుకోగలరని తెలిపారు. నిర్ణీత కాల పరిమితి దాటిన తదుపరి 25 శాతం అదనపు పెనాల్టీ చెల్లించుకోవలసి వుంటుందని తెలిపారు.

కావున గడువు తేదీలోగా డి & ఓ ట్రేడ్ లైసెన్సు ఫీజులను చెల్లించి లైసెన్సును పునరుద్ధరణ చేసుకోవలసినదిగా కమిషనర్ తెలిపారు. ట్రేడ్ లైసెన్సులు జివిఎంసి నుండి పొందకుండా వ్యాపారాలు నడపడం చట్టరీత్యా నేరమని తెలిపారు.

జిల్లాలో 28,461 మందికి రూ.5.70 కోట్ల రైతు భరోసా సాయం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైఎస్సార్ రైతు భరోసా - పీఎం కిసాన్ పథకంలో భాగంగా జిల్లా నుంచి 28,461 మంది రైతులు ఆర్థిక ప్రయోజనం పొందారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్ మోహన్ రెడ్డి బుధవారం తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుంచి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ఐదో ఏట మూడో విడతకు చెందిన నిధుల విడుదల కార్యక్రమాన్ని చేపట్టారు. దీనిలో భాగంగా విశాఖపట్టణం జిల్లాకు చెందిన రైతుల ఖాతాల్లో రూ.5.70 కోట్ల నిధులను జమ చేశారు. అలాగే వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాల కింద రూ.32.51 లక్షలను సంబంధిత రైతుల ఖాతాల్లో జమ చేశారు.

జిల్లా స్థాయి కార్యక్రమం కలెక్టర్ కార్యాలయ వీడియో సమావేశ మందిరంలో జరిగింది. జిల్లాకు చెందిన రైతులు, ఇతర అధికారులతో పాటు జిల్లా కలెక్టర్ డా॥ ఎ. మల్లికార్జున కార్యక్రమంలో భాగస్వామ్య మయ్యారు. ముఖ్యమంత్రి ప్రసంగం అనంతరం రైతు భరోసా, వైఎస్సార్ సున్నావడ్డీ పంట రుణాలకు సంబంధించిన నమూన చెక్కులను కలెక్టర్, ఇతర అధికారుల చేతుల మీదుగా జిల్లాకు చెందిన రైతులకు అందజేశారు.

జిల్లా నుంచి కార్యక్రమంలో జిల్లా కలెక్టర్‌తో పాటు, వ్యవసాయ శాఖ అధికారి అప్పలస్వామి, ఉద్యాన శాఖ అధికారి మన్మథరావు, ఇతర అధికారులు, రైతులు పాల్గొన్నారు.

పంచాంగం

గురువారం 29-02-2024
శోభకృత్ నామ సంవత్సరము
ఉత్తరాయణం ,శిశిర ఋతువు
మాఘ మాసం

తిథి	: బ. పంచమి రా. 02.18
నక్షత్రం	: చిత్త ఉ. 07.38
వర్జ్యం	: ప. 01.22 ల 03.03

అబ్బురుపరిచిన చిన్నారుల సైన్స్ ఎగ్జిబిషన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): సర్ సివి రామన్ జయంతి సందర్భంగా విశాఖ ఇనుకతోటలో గల అక్షర పాఠశాలలో చిన్నారులు సైన్స్ డే వేడుకలలో ప్రదర్శించిన ప్రయోగ నమూనాలు చూపరులను ఆకట్టుకున్నాయి.

యూకేజీ నుండి 10వ తరగతి విద్యార్థులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు. సోలార్ పవర్ కోసం, వంటలు విధానం, గ్రహాలు నడిచే తీరు, రాకట్ ప్రయోగం కోసం పలు రకాలు విధానాలును విద్యార్థులు సందర్శకులకు చిట్టి బుజ్జి మాటలతో వివరించారు.

ఈ కార్యక్రమానికి అతిథిగా విచ్చేసిన నాగసుధలక్ష్మి విద్యార్థులకు మానవ జీవన విధానం గురించి తెలిపారు.

ఈ వేడుకలో విద్యార్థులతో పాటు స్కూల్ యాజమాన్యం, స్కూల్ టీచర్స్, తల్లిదండ్రులు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయ నిర్మాణానికి కోటి,60 లక్షలు సీజిఎఫ్ నిధులు మంజూరు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంలో శిథిలావస్థలో ఉన్న క్యూ - కాంప్లెక్స్ మరియు మండపం పునర్నిర్మాణం నిమిత్తం సిజిఎఫ్ నిధుల నుండి కోటి రూపాయిల గ్రాంట్ ఇప్పించాలిసిందిగా రాష్ట్ర మంత్రివర్యులు గుడివాడ అమర్నాథ్ దేవస్థానం చైర్మన్, ఈట మరియు పాలకమండలి సభ్యులు కోరగా వారు వెంటనే స్పందించి దేవదాయ ధర్మదాయ శాఖామాత్యులు కొట్టు సత్యనారాయణకి, కమిషనర్ ఎస్. సత్యనారాయణకి సిఫార్సు చేయగానే వారు ప్రతిస్పందించి అమ్మవారి దేవస్థానం నుండి మాచింగ్ గ్రాంట్‌గా 60 లక్షలు జోడించి మొత్తంగా 1కోటి 60 లక్షలు ఎస్టిమేటెడ్ నిధులను మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈట మరియు సహాయ కమిషనర్ బండారు ప్రసాద్‌లు మాట్లాడుతూ శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానంకి సంబంధించి గతంలో సీ జి ఎఫ్ నిధులు ద్వారా మొట్టమొదటి సారిగా అధిక మొత్తంలో మ్యాచింగ్ గ్రాంట్ 60 లక్షలు మినహాయించి మరో కోటి రూపాయిలు మంజూరు చేయడం గొప్ప విషయమని, ఇందుకు గాను చొరవ తీసుకొని సిఫార్సు చేసి త్వరితంగ నిధులు మంజూరు అయ్యేలా కృషిచేసిన మంత్రి గుడివాడ అమర్నాథ్‌కి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని, త్వరలోనే పర్మిషన్‌లు తెప్పించి, టెండర్లు పిలిచి పనులు ప్రారంభిస్తామని తెలియజేసారు. అనంతరం రింగ్ రోడ్డులో ఉన్న మంత్రి క్యాంపు ఆఫీస్‌కి వెళ్లి మంత్రి అమర్నాథ్‌ని కలిసి,

శాలువా కప్పి అభినందించి, అమ్మవారి ఆశీర్వాదం, ప్రసాదం అందచేశారు. ఈ కార్యక్రమంలో అనకాపల్లి నియోజకవర్గ సమన్వయకర్త మలసాల భరత్ కుమార్, దేవస్థాన ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాసరావు, అడారి ఉమా శ్రీనివాస రావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లవిల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమంద్ర శ్రీనివాసు, సిబ్బంది వేగిమురళి, తదితరులు పాల్గొన్నారు.

(మొదటి పేజీ తరువాయిలు)

ప్రధాని వృద్ధుల ఆసరా

రామ్ కుమార్, పల్లి శ్రీనివాసు నాయుడు, పావని, జీవీఎంసీ సిబ్బంది మరియు ఇతర ఉన్నతాధికారులు, అధిక సంఖ్యలో నాయకులు, లబ్ధిదారులు పాల్గొన్నారు అని కార్యక్రమ కోఆర్డినేటర్ రూపాకుల రవికుమార్ తెలియజేశారు.

రెండు పథకాల నిధులు విడుదల చేసిన వైఎస్ జగన్

టీడీపీ ప్రభుత్వంలో పేరుకుపోయిన బకాయిలను తామే చెల్లించామని చెప్పారు. పెట్టుబడి సాయం కింద 12,500 రూపాయలను చెల్లిస్తామంటూ ఎన్నికల్లో ఇచ్చిన హామీని అమలు చేస్తున్నామని, పెట్టుబడి సాయాన్ని సైతం పెంచామని అన్నారు.

మేనిఫెస్టోలో ఇచ్చిన హామీ కంటే కూడా ఒక్కో రైతన్నకు అదనంగా రూ.17,500 ఇస్తున్నామని వైఎస్ జగన్ వివరించారు. రైతులు, రైతు కూలీలు బాగుండాలనేదే తమ ఉద్దేశమని, అందుకే- క్రమం తప్పకుండా రైతు భరోసా కింద సహాయాన్ని అందించామని పేర్కొన్నారు.

రాష్ట్రంలో సుమారు 50 శాతంలోపు రైతులకు ఉన్న భూమి అర హెక్టారు లోపేనని ఆయన గుర్తు చేశారు. అలాగే అర హెక్టారు నుంచి హెక్టారు వరకు భూములు ఉన్న రైతులు 70 శాతం మంది ఉన్నారని, పెట్టుబడి సహాయం కింద విడుదల చేసిన నిధులు వారికి ఎంతో మేలు చేసిందని జగన్ అన్నారు.

సున్నా వడ్డీ కింద కూడా 215.98 కోట్ల రూపాయలను విడుదల చేశామని, రుణాలు తీసుకుని క్రమం తప్పకుండా కట్టే రైతులపై ఆర్థిక భారం పడకుండా చేస్తున్నామని అన్నారు. ఇప్పటివరకూ 84.66 లక్షల మంది రైతన్నలకు ఇప్పటి వరకూ అందించిన వడ్డీ రాయితీ 2,050 కోట్లుగా వివరించారు.

19 లక్షల మంది రైతులకు 9 గంటలపాటు నాణ్యమైన కరెంటు ఇస్తున్నామని జగన్ అన్నారు. ఉచిత విద్యుత్ కింద ప్రతి రైతుకు 45,000 రూపాయల వరకు మేలు జరుగుతోందని చెప్పారు. దీని కోసం ఏడాదికి సుమారు 9,000 కోట్ల రూపాయలను ఖర్చు చేస్తున్నామని జగన్ తెలిపారు.

రైతుల తరఫున ఉచిత పంటల బీమాకు ప్రీమియం కడుతున్న ఏకైక రాష్ట్రం తమదేనని జగన్ చెప్పారు. గతంలో ఎప్పుడూ కూడా రైతుల తరఫున బీమా ప్రీమియం చెల్లించలేదని, ఇలాంటి పథకం దేశంలో ఎక్కడా లేదని అన్నారు. రైతులకు ఎక్కడ కష్టం వచ్చినా ఏ సీజన్‌లో నష్టం జరిగితే అదే సీజన్ ముగిసేలోగా ఇన్‌పుట్ సబ్సిడీ ఇచ్చామని పేర్కొన్నారు.

గిరిజనులంటే చంద్రబాబుకు ఎనలేని ప్రేమ

బిడ్డల కోసం ఎన్టీఆర్ బేబీకిట్ పథకాన్ని అమలు చేశారు. ప్రసవించిన అనంతరం తల్లిబిడ్డను ఇంటికి సురక్షితంగా చేర్చేందుకు తల్లిబిడ్డ ఎక్స్ ప్రెస్ పథకాన్ని అమలు చేశారు. గిరిజన ప్రాంతాల్లో ఫీడర్ అంబులెన్సులు పెట్టి వైద్య సదుపాయాలు అందుబాటులోకి తెచ్చారు. గిరిజన బిడ్డల కోసం బెస్ట్ అవైలబుల్ స్కూల్స్ పథకాన్ని ప్రవేశపెట్టి అమలు చేశారు. ఇలాంటి మంచి మంచి పథకాలను జగన్మోహన్ రెడ్డి సీఎం అయ్యాక రద్దు చేసి గిరిజనులకు సంక్షేమాన్ని దూరం చేశారు. వైసీపీ ప్రభుత్వం పని రద్దు చేయడం, కూలదోయడమే.

అరకును ప్రమోట్ చేసిన వ్యక్తి చంద్రబాబు: అరకు ప్రాంతం విశిష్టతను ఈ దేశానికి, ప్రపంచానికి చాటి చెప్పేందుకు చంద్రబాబు ఎంత కష్టపడ్డారో అరకు ప్రాంతం ప్రజలందరికీ తెలుసు.

చంద్రబాబు గిరిజన ప్రాంతాలకు చేసిన అభివృద్ధిపై నాకు దాదాపు పాపుగంట పాటు వివరించారు. తెలుగుదేశం పాలనలో అభివృద్ధిలో దూసుకుపోయిన గిరిజన ప్రాంతాలు నేడు సరైన రోడ్లు కూడా లేని దుస్థితికి వచ్చాయంటే దానికి కారణం జగన్మోహన్ రెడ్డి ప్రభుత్వం.

అరకు అంటే ఎవరికైనా గుర్తుకొచ్చేది అరకు కాఫీ. అరకు కాఫీ అభివృద్ధికి చంద్రబాబు ఇచ్చిన ప్రోత్సాహం గతంలో ఎవరూ ఇవ్వలేదు. వైసీపీ ప్రభుత్వం అసలు పట్టించుకోవడం లేదు.

అరకు ప్రాంతంలో పండే పంటలకు అంతర్జాతీయ, జాతీయ మార్కెట్లో గుర్తింపు తెచ్చిన ఘనత చంద్రబాబుది.

అరకు కాఫీకి యూకే, ప్యారీస్, ఇతర దేశాల్లో ప్రమోట్ చేసి అంతర్జాతీయంగా అరకు కాఫీకి ఖ్యాతిని సంపాదించిన వ్యక్తి చంద్రబాబు.

కుటుంబాన్ని, సన్నిహితులను ప్రక్కనపెట్టి రాష్ట్రం కోసం, గిరిజన ప్రాంతాల అభివృద్ధి కోసం చంద్రబాబు కష్టపడి పనిచేశారు.

గిరిజనులు కూడా చంద్రబాబుపై ఎనలేని ప్రేమాభిమానాలు చాటుకున్నారు.

చంద్రబాబును అక్రమంగా అరెస్టు చేసిన సమయంలో గిరిజన ప్రాంతాలన్నీ తల్లడిల్లాయి. శాంతియుత ర్యాలీలు, నిరసన కార్యక్రమాలు చేసి మాకు అండగా నిలిచారు.

వైసీపీ ప్రభుత్వం శాంతియుత నిరసనలు చేసిన వారిపై అక్రమ కేసులు పెట్టి జైళ్లకు పంపింది. మహిళలను స్టేషన్లకు తీసుకెళ్లి అర్ధరాత్రి వరకు స్టేషన్లలోనే నిర్బంధించి కర్కశంగా వ్యవహరించారు.

జగన్ పాలనలో గంజాయి, లిక్కర్, శాండ్ మాఫియాలో ఏపీ నంబర్ వన్:

చంద్రబాబు పాలనలో అభివృద్ధి, సంక్షేమం, పారదర్శక పాలన, యువతకు ఉపాధి, ఉద్యోగావకాశాలు తీసుకు రావడంలో నంబర్ వన్‌గా ఉండేది.

జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రి అయ్యాక ఏపీని గంజాయి, డ్రగ్స్, కల్తీ లిక్కర్ మాఫియా, శాండ్ మాఫియా, మహిళలపై అఘాయిత్యాలు, రైతుల ఆత్మహత్యల్లో నంబర్ వన్ స్థానానికి తీసుకెళ్లారు.

రాష్ట్ర ప్రజలకు తాత్కాలిక పథకాలను ఇచ్చి, దీర్ఘకాలిక ప్రయోజనాలను దూరం చేస్తున్న మోసకారి ప్రభుత్వం వైసీపీ ప్రభుత్వం.

ప్రశ్నిస్తున్నారనే చంద్రబాబు అరెస్టు:- వైసీపీ ప్రభుత్వ దుర్మార్గాలను ప్రశ్నిస్తున్నారనే కోపంతో చంద్రబాబుపై ఆధారాలు లేని కేసులు పెట్టి అక్రమంగా 53రోజులు జైల్లో నిర్బంధించారు.

చంద్రబాబును అరెస్టు చేసి మా కుటుంబాన్ని, చంద్రబాబును రోడ్డుమీదకు రాకుండా చేయాలని జగన్ ప్రభుత్వం కుట్ర చేసింది.

చంద్రబాబు, మేము ఎక్కడా అధైర్యపడలేదు

చంద్రబాబు అక్రమ అరెస్టుతో తల్లడిల్లి మనస్తాపంతో మరణించిన కార్యకర్తల గురించి చంద్రబాబు జైల్లో ఉండి ఆలోచించారు తప్ప అప్పుడు కూడా మా కుటుంబం గురించి ఆలోచించలేదు.

చనిపోయిన కార్యకర్తల ఇళ్లకు వెళ్లి, పరామర్శించి వారికి పార్టీ అండగా నిలబడుతుందనే ధైర్యాన్ని నింపాలని చంద్రబాబు తాను కష్టంలో ఉన్న సమయంలో నాతో చెప్పారు.

పార్టీ అంటే, కార్యకర్తలంటే చంద్రబాబుకు అంత ప్రాణం. ఆయన బలం కార్యకర్తలు, మహిళలు.

చంద్రబాబును మరిన్ని కేసులో ఇరికించి ప్రజలకు దూరం చేయాలని వైసీపీ ప్రభుత్వం ఎన్ని కుట్రలు పన్నింది కానీ, వాళ్ల వల్ల కాలేదు.

లీడర్ అంటే చంద్రబాబా? జగనా? ప్రజల కోసం ఏ కష్టమొచ్చినా నిలబడి, పోరాడి ప్రజల సంక్షేమమే ధ్యేయంగా పనిచేసేవాడే నిజమైన లీడర్. ఏ తప్పు చేయకుండా, కుటుంబాన్ని సైతం ప్రక్కనపెట్టి ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం నిరంతరం తపించిన వ్యక్తి చంద్రబాబు. కష్టకాలంలో ఉండి కూడా ప్రజల కోసం ఆలోచించిన వ్యక్తి చంద్రబాబు. ప్రజలకు జరుగుతున్న అన్యాయంపై, ప్రభుత్వ దోపిడీ విధానాలపై పోరాడిన వ్యక్తి చంద్రబాబు.

డబ్బులు కోసం, తమ భజనాలు నింపుకోవడం కోసం అడ్డొచ్చిన వారిని తొలగించుకుంటూ వెళ్లేవారిని ఏమనాలి? వైసీపీ నాయకులు, జగన్మోహన్ రెడ్డి డబ్బు ఎక్కడుందో అక్కడుంటారు. పేదలు, బడుగు బలహీన వర్గాలు, అభివృద్ధికి ఆమడ దూరంలో నిలిచిన వర్గాల పక్కన నిలబడే వ్యక్తి చంద్రబాబు. 2014-19 పాలనలో ఏపీకి అనేక పరిశ్రమలు, కంపెనీలను తీసుకొచ్చి యువతకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించిన వ్యక్తి చంద్రబాబు. చంద్రబాబు తీసుకొచ్చిన కంపెనీలను కమిషన్ల కోసం వెధించి ప్రక్కనున్న రాష్ట్రాలకు వాటిని తరిమేసి రాష్ట్ర యువతను నిరుద్యోగులుగా మార్చిన వ్యక్తి జగన్మోహన్ రెడ్డి. రాష్ట్ర ప్రజలు నేడు మన చేతిలోకి ఎన్ని డబ్బులు పథకాల ద్వారా వచ్చాయి అనేది కాకుండా దీర్ఘకాలిక ప్రయోజనాల కోసం పనిచేసే నిజమైన నాయకుడు ఎవరో ఆలోచించాల్సిన సమయం వచ్చింది. ప్రజలే లీడర్ ఎవరో, దోపిడీదారుడు ఎవరో తేల్చుకోవాలి.

వైసీపీ పాలనలో మహిళలకు రక్షణ శూన్యం జగన్మోహన్ రెడ్డి పరిపాలనలో రాష్ట్ర మహిళలకు రక్షణ కరువైంది. పంచాయతీ పంపు రావడం లేదని, ప్రభుత్వ అధికారులు, నాయకులు పట్టించుకోవడం లేదని తమ సమస్యకు పరిష్కారం చూపాలని చిత్తూరుజిల్లా, బంగారుపాళ్యం కు చెందిన హంసవేణి టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసింది. తమకు వ్యతిరేకంగా టీడీపీ నేతలకు ఫిర్యాదు చేసిందనే కోపంతో అక్కడి వైసీపీ నేతలు హంసవేణి రెండు కళ్లను పీకేశారు. హంసవేణికి ఓ వికలాంగుడైన కుమారుడు ఉన్నాడు. భర్త లేడు. ఈ కుటుంబానికి దిక్కెవరు? ఆ కుటుంబం ఎలా బ్రతకాలి? ఇవేవీ వైసీపీ నాయకులు, జగన్మోహన్ రెడ్డి పట్టవు. తమను ప్రశ్నిస్తే, తమకు అడ్డొస్తే మహిళలు అని కూడా చూడకుండా దాడులు, అకృత్యాలకు పాల్పడుతున్నారు. జగన్ పాలనలో మహిళలపై దాడులో ఏపీని ముందు వరుసలో నిలబెట్టారు. మహిళల మిస్సింగ్ కేసులు ఏపీలోనే ఎక్కువ నమోదవుతున్నాయి. మహిళలంతా ఒక్కసారి ఆలోచించాలి. చంద్రబాబు పరిపాలనలో ఎప్పుడైనా ఇలా జరిగిందా? లేదు. ఎవరి పరిపాలన వస్తే మహిళలు సురక్షితంగా, ధైర్యంగా ఉంటారో మహిళలే తేల్చుకోవాలి. మహిళాశక్తి చాలా బలమైనది. మహిళలు తలచుకుంటే ఏదైనా సాధిస్తారు. పురుషులకు మహిళలు ఎందులోనూ తీసిపోరు అనే విషయాన్ని ప్రతి మహిళ గుర్తుపెట్టుకోవాలి.

నాలుగున్నరేళ్లుగా టీడీపీ కార్యకర్తలపై హింసాకాండ:- వైసీపీ అధికారంలోకి వచ్చిన నాటి నుండి టీడీపీ కార్యకర్తలపై దాడులు, హింసాత్మక చర్యలకు పాల్పడుతున్నారు. ప్రభుత్వ అవసీతిని, దోపిడీ వ్యవహారాలను ప్రశ్నించిన వారిని వైసీపీ నేతలు దారుణంగా చంపేస్తున్నారు. ఇసుక అక్రమ రవాణాను అడ్డుకున్న టీడీపీ కార్యకర్తలను, కల్తీ మద్యాన్ని ప్రశ్నించిన కార్యకర్తలను వైసీపీ నేతలు అత్యంత క్రూరంగా రోడ్డుపైనే చంపేశారు. నాలుగున్నరేళ్లలో టీడీపీ కార్యకర్తలపై దాడి జరగని రోజు లేదు. అక్రమ కేసులు పెట్టి జైళ్లలో మగ్గబడుతున్నారు. టీడీపీ కార్యకర్తలంతా ఒక్కటవ్వాల్సిన సమయం వచ్చింది. రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తును నిలబెట్టుకునే అవకాశం త్వరలో మన చేతికి రాబోతోంది. రానున్న ఎన్నికలను ప్రశాంతంగా, నిజాయితీగా జరిగేలా ప్రతి కార్యకర్త చొరవ తీసుకోవాలి.

రాష్ట్రం బాగుండాలనే భార్య,బిడ్డను వదిలి లోకేష్ పాదయాత్ర:- వైసీపీ చేతిలో నలిగిపోతున్న రాష్ట్ర భవిష్యత్తును కాపాడేందుకు లోకేష్ యువగళం పేరుతో పాదయాత్రచేయాలని నిర్ణయించుకుని మాతో చెప్పాడు. పదవుల కోసం కుటుంబ సభ్యులనే చంపుకుంటున్న ఈ వైసీపీ నేతలు పాదయాత్ర చేస్తే ఏమైనా చేస్తారేమో అని భయపడ్డాను. రాష్ట్ర యువత, భావితరాల భవిష్యత్తు బాగుండాలంటే అన్ని వర్గాలను చైతన్యవంతం చేయాలనే ఉద్దేశంతో లోకేష్ను ఆశీర్వదించి ముందుకు పంపించాను. 226రోజులు, 3132 కిలోమీటర్లు లోకేష్ పాదయాత్ర చేశాడు...ఇది సామాన్యమైన విషయం కాదు. భార్య, చిన్న బిడ్డను వదిలేసి 8నెలలు రోడ్డుపైనే లోకేష్ మీలో ఒకడిగి తిరిగాడు. అన్నివర్గాల ప్రజలతో మమేకమై వారి కష్టాలను తెలుసుకున్నాడు. వారికి బంగారు బాటలు వేయడానికి ప్రణాళిక సిద్ధం చేసుకున్నాడు.

ఎన్నికల్లో అడ్డు తగిలితే తొక్కుకుంటూ ముందుకెళ్లడమే రానున్న ఎన్నికలు చాలా ముఖ్యమైనవి. రాష్ట్ర భవిష్యత్తును నిర్ణయించేవి. దోపిడీదారులు మరోసారి అధికారాన్ని చేజిక్కించు కోవాలని కుట్రలు చేస్తున్నారు. టీడీపీ కార్యకర్తలంతా ఏకతాటిపైకి రావాలి. పార్టీని గెలిపించుకునేందుకు ముందుకు కదలాలి. ఎన్నికల్లో అధికారపార్టీ ఏదైనా అవకతవకలకు పాల్పడితే సైకిల్ తొక్కుకుంటూ ముందుకెళ్లినట్లు అవినీతిపరుల ఆగడాలను తొక్కుకుంటూ ముందుకెళ్లిపోవాలి. ఎక్కడా వెనకడుగు వేయొద్దు. రాష్ట్రంలోని ప్రతి కార్యకర్త చేతిలో ఉన్న ఓటు అనే ఆయుధాన్ని బలంగా వాడాలి. ప్రజా వ్యతిరేకులను ఓటు అనే ఆయుధంతో ఓడించాలి. రాష్ట్రం బాగుపడాలంటే యువత, మహిళల భవిష్యత్తు బాగుండాలంటే పసుపుజెండా ఎగరాలి. చంద్రబాబు ముఖ్యమంత్రి కావాలి. గిరిజనుల భవితవ్యం చంద్రబాబు గెలుపులోనే సాధ్యం అని ప్రతి గిరిజన బిడ్డ గుర్తు పెట్టుకోవాలి.

నేను శాశ్వతం కాదు. ఈ రాష్ట్రం శాశ్వతం.

రాష్ట్ర ప్రజలకు చంద్రబాబు సందేశం "మీ పిల్లలు పెద్దవాళ్లు అయ్యేసరికి నేను ఉంటానో లేదో తెలియదు. కానీ ఈ తరం బాగుండాలి, వచ్చే తరం చల్లగా ఉండాలనేదే నా ఆలోచన. రాష్ట్ర కుటుంబ పెద్దగా దీన్ని నా బాధ్యతగా భావిస్తున్నాను. నేను శాశ్వతం కాదు. ఈ రాష్ట్రం శాశ్వతం. పూర్వవనున్న పాలకుల శాశ్వతం. నిర్మాణమవుతున్న అమరావతి శాశ్వతం. రాయలసీమలో పారే నీరు శాశ్వతం. మాతృభూమి శాశ్వతం. తెలుగుతల్లి, తెలుగునేల శాశ్వతం. అనే విషయాన్ని ప్రతి ఒక్కరూ గుర్తుపెట్టుకోవాలని కోరుతున్నాను." అని చంద్రబాబు ఇప్పటికే రాష్ట్ర ప్రజలకు సందేశాన్ని ఇచ్చారు. ఆయనకు కుటుంబం, పదవులు ముఖ్యం కాదు. ఈ రాష్ట్రం, రాష్ట్ర భవిష్యత్తు, భావితరాల భవిష్యత్తు ముఖ్యం. అంతిమ నిర్ణయం మీదే.

ఎన్నికల ప్రక్రియను పక్కాచేస్తేందేందుకు 93 రకాల బృందాలు

19,62,440గా ఉండని స్పష్టం చేశారు. కేంద్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఓటర్ల సంఖ్యను అనుసరించి జిల్లాలో 1941 పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేశామని రాజకీయ పార్టీల ప్రతినిధులకు వివరించారు. ఎక్కడైనా ఓటర్ల సంఖ్య 1500 దాటితే ఆయా పోలింగ్ కేంద్రాల పరిధిలో అనుబంధ పోలింగ్ కేంద్రం ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. దీనికి సంబంధించి మార్చి 05వ తేదీ నాటికి వచ్చిన దరఖాస్తులను పరిగణనలోకి తీసుకొని కేంద్ర ఎన్నికల సంఘానికి నివేదిస్తామని కలెక్టర్ స్పష్టం చేశారు. రాజకీయ పార్టీల ప్రతినిధులు ఓటర్ల జాబితా, పోలింగ్ కేంద్రాల కేటాయింపు తదితర అంశాలపై వారి సలహాలు, సూచనలు అందజేశారు.

సమావేశంలో వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు, ఎన్నికల సెల్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

విశాఖ సమాచారమ్

గురువారం 29-02-2024

పాత మధురాలు..వాస్తవాలు ..

డబ్బుకు ప్రాధాన్యం ఇప్పటిలో పాల్చితే, అపుడు బాగా తక్కువ.

2000కు ముందు వరుసగా 3, 4 ఏళ్లు కరువు వచ్చినా, బియ్యం, తదితర నిత్యావసరాల ధరలు పెరగలేదు.

విశాఖపుయిన ఇళ్ళు. అపార్ట్మెంట్స్ దాదాపుగా లేవు.

బిచ్చగాళ్ల రోజూ ఇంటికి భిక్షానికి వచ్చి, పెట్టిన అన్నం, కూరా సంతోషంగా తీసుకుని వెళ్ళే వారు.

సంక్రాంతి వస్తుందంటే, పోటీలు పడి అమ్మాయిలు ఇంటి ముందు పెద్ద పెద్ద ముగ్గులేసేవారు హరిదాసులు, గంగిరెద్దుల సందళ్లు.

కేటరింగ్లు లేవు. ఏ శుభకార్యం జరిగినా, బంధువులు పది రోజులు ఉండి, తలా చెయ్యి వేసి, వంటల నుంచి బట్టలు ఉతికే వరకు అన్ని చేసే వారు.

పిల్లలకు స్వీట్స్, కారప్పూస అన్నీ ఇంటిలోనే తయారు చేసి, అత్తయ్యలు తెచ్చేవారు.

ఎందరో పిల్లలు బంధువుల ఇళ్ళల్లో ఉంటూ చదువుకునే వారు బంధువులు వస్తే రెండు మూడు వారాలు ఉండి వెళ్ళే వారు. వాళ్ళు వెళ్లి పోతుంటే పిల్లలు, వెంటపడి అపుడే వెళ్ళవద్దు అని ఏడిచేవారు. ఇపుడు బంధువులు వస్తున్నారంటే ఏడుస్తున్నారు.

ఎంత దూరమైనా ఊళ్ళో నడిచి లేక సైకిల్ పైనే వెళ్లే వాళ్ళం. ఇపుడు ఇంటి పక్క షాప్ కైనా, బండి తీయాల్సిందే.

సైకిలకు హెడ్ లైట్ లేక పాతే ట్రాఫిక్ పోలీసులు ఫైన్ వేసే వారు. సైకిళ్లకు లైసెన్సులు కూడా ఉండేవట.

రిక్షావాడు బాడుగకు పావలా తక్కువకు బేరమాడితే, ఇంకో పది పైసలు ఇప్పించండి బాబు అని బతిమాలే వాడు. ఇపుడు ఆటో వాడు, చెప్పిన రేట్కు తక్కువ అడిగాం అనుకో, వాడు తిట్టి పోకుండా ఉంటే మన అదృష్టం.

స్కూటర్, లునా, మోపా ఉండేవి. స్కూటర్ అంటే బజాజ్ చేతక్. బుకింగ్ చేస్కుంటే, 1-2 ఏళ్లు తరువాత వచ్చేది.

ట్రైన్ రావడానికి కొంత ముందు స్టేషన్ కు వెళ్లి, రిజర్వేషన్ అప్పటికి అపుడే చేయించుకునే వారు, దొరుకుతుందో లేదో అని ఆందోళన లేకుండా!

సాయంత్రం ట్రైన్లో వెళ్తుంటే, స్టేషన్ల మధ్య గూళ్లకు చేరుకుంటున్న వేల కొద్ది పక్షుల సందడి కనబడేది, వినబడేది. ఇపుడు ఏమీ లేదు. నిశ్శబ్దం.

ట్రైన్, బస్లలో మనుషులు మాట కలిపి, తెలియని వారయినా కష్ట సుఖాలు చెప్పుకునే వారు. ఇపుడు తెలియని వారితో మాట్లాడితే, ప్రమాదమే!

కుటుంబంకి ఫ్యామిలీ డాక్టర్ ఉండే వారు. ఇన్ని కొత్త రోగాలు, స్పెషలిస్ట్ లు లేర బెస్ట్లో 60% ఫస్ట్ క్లాస్ వచ్చినదంటే చాల గొప్ప. ఇపుడు తొంభై ఎనిమిది శాతం కూడా సాధారణం.

ఇంటిలో నాయనమ్మ, తాతయ్యలు తప్పక ఉండే వారు.

కూల్ డ్రింక్ అంటే గోల్డ్ స్పాట్ యే!

ప్రతి వేసవి సెలవులు తప్పక అమ్మమ్మ, తాతయ్యల ఇంటికే. మధ్యాహ్నం చెట్లు ఎక్కడం, కాయలు కోయడం తప్పనిసరి. నీళ్లు ఎక్కడ ఏ పంప్ క్రిందనైనా త్రాగేసే వారు. వాటర్ ఫిల్టర్లు లేవు.

వేసవిలో రోజూ సాయంత్రం 7కు కరెంట్ పోయేది. కిరోసిన్ తో పని చేసే లాంతర్లు, ముగ్గ తో తోమి సిద్ధం చేసే వారు.

గ్రామాల్లో ఎద్దుల బండ్లు పై సరదా సవారీ.

కోడి కూతతోనే నిద్ర లేవటం. అలారంలు లేవు.

అందరి ఇళ్ళలో ఏటి బావులు, వేడి నీటికి బాయిలర్ లు లేక బొగ్గుల కుంపట్ల ఉండేవి.

ఏడు పెంకులాట, గిల్లి దండా, దాగుడు మూతలు, గాలి పటాలు, గోళీకాయల ఆటలు, గల్లీ క్రికెట్, కోతి కొమ్మచ్చి, సైకిల్ పందేలు, ఇవే మన ఆటలు.

ఉత్తరాలు కార్డ్, ఇన్లాండ్ లెటర్స్ ప్రధాన సమాచార వారధి. అపుడపుడు ట్రంక్ కాల్. టెలిగ్రామ్ వచ్చింది అంటే దడే, అర్ధరాత్రి అయినా వచ్చు తలుపు కొట్టి ఇచ్చే వారు.

టెలిఫోన్, ఫ్రిడ్జ్, టి.విలు ఉన్నవారు గొప్ప ధనవంతులు.

కాలేజీల్లో చదివే పిల్లలకు డబ్బులు పంపాలంటే, మనీ ఆర్డర్ యే గతి. అది తెచ్చిన పోస్ట్ మాన్ కు 2 రూపాయలు బహుమానం. ఇంటికి పిల్లలు ఉత్తరం రాసి పంపిస్తే, దానిని పోస్టుమాన్ యే చదివి, వారికి వినిపించే వారు. సినిమాకు వెళుతుమే గొప్ప ఆటవిడుపు. సినిమా ప్రచారం గూడు రిక్షా, పాంఫ్లెట్లు, పోస్టర్లు. ప్రసాద్ పెన్, అశోక్ పెన్, హీరో ఫౌంటైన్ పెన్లు చాలా పేరు గాంచినవి. రెనాల్డ్స్ పాయింట్ పెన్ అంటే క్రేజ్!.

స్కూళ్లకు పిల్లల కోసం గూళ్ళు రిక్షాలు ఉండేవి. 5,6 తరగతులకు వచ్చారంటే పిల్లలే నడిచి స్కూలుకి వెళ్లి పోయేవారు. ఏకప్ డ్రాప్లు లేవు. దీపావళికు పది నుంచి నెల రోజుల ముందే టపాసులు పేలుతుండేవి. తారాజువ్వలు, సిసింద్రీలు పిల్లలే తయారు చేసుకునే వారు.

గుడులలో హరికథా కాలక్షేపం సర్వ సాధారణం. సినిమా హాలకు వెళ్తే, నేల, బెంచి, కుర్చీ, బాల్కనీ టికెట్లు. థియేటర్ లోపల సిగరెట్లు, బీడీలు కాల్చుకు సినిమాలు చూసే వారు. అలానే ట్రైన్, హోటల్స్, బస్లలో కూడా యథేచ్ఛగా సినిమా పాటలకు లిరిక్స్ పుస్తకాలు పాపలకు అమ్మేవారు.

పొరాణిక, కుటుంబ, సామాజిక, భక్తిరస చిత్రాలదే రాజ్యం.

పెద్దలకు వార్తా పత్రిక లు ఈనాడు, ఆంధ్ర జ్యోతి, ఆంధ్ర ప్రభ, ఉదయం, వార్త, ప్రజా శక్తి. పిల్లలకు: చందమామ, బొమ్మరిల్లు, బాల జ్యోతి. గృహిణులకు: ఆంధ్ర భూమి, స్వాతి వారపత్రిక లు. యువకులకు: యువ, స్వాతి మాస పత్రికలు. పెద్దవారికి రీడర్స్ డైజెస్ట్, ప్రభుత్వ ఉద్యోగార్థులకు ఎంప్లాయిమెంట్ న్యూస్, ఫీల్లీలు ఇలా !

వార్తలంటే రేడియో, సినిమా పాటలంటే శుక్రవారం సాయంత్రం 7 గంటలకు, అరగంట చిత్ర లహరి .సినిమా అంటే నెలకో, రెండు నెలలకో DD Nationalలో వచ్చే తెలుగు సినిమా వచ్చేది. దసరా, సంక్రాంతి పండక్కి ఫ్రెండ్స్తో కలసి సరికొత్త సినిమాలు చూడటం అదోక గమ్మత్తైన సరదా. ఎవరైనా ఫ్రెండ్స్ తను చూడని సినిమా చూసివుంటే వారితో ఆ సినిమా కథ అడిగి మరీ చెప్పించు కోవడం మహా సరదా.

సాంకేతిక విప్లవాలు మన జీవితాల్లో సుఖాన్ని తెచ్చాయి, అలాగే మనిషిని సోమరిని చేసి అనారోగ్యాన్ని అంటగడు తున్నాయి. మనుషులమధ్య అపాయంగా పలకరింపులు కరువై, దూరాన్ని పెంచుతున్నాయి.

ఇలా గమ్మత్తైన విషయాలు ఎన్నో, ఎన్నేనో. అప్పటి రోజులు గడిపిన వారికి మరువురాని మధురానుభూతులు.ఆ పాత మధురాలు తిరిగి రాని అమృతస్మృనాలు.

బాందేవపురం గ్రామంలో టిడిపి సూపర్ సిక్స్ కార్యక్రమం

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): పద్మనాభం మండలం బాందేవపురం గ్రామపంచాయతీ మరియు విజయ రాంపురం గ్రామంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబునాయుడు ఆదేశాల ప్రకారం పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కాళ్ళ నగేష్ కుమార్ అధ్యర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు బాబు సూపర్ 6 ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఇంటింటి ప్రచారం కొరకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

నూకాంబిక ఆలయంలో ఘనంగా అమ్మవారి ఉత్సవ విగ్రహ ప్రతిష్ట

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఉత్తరాంధ్ర ఇలవేల్పు శ్రీ నూకాంబిక అమ్మవారి కొత్త అమావాస్య జాతర ఏప్రిల్ నెలలో జరుగు సందర్భంగా అమ్మవారి మాలా ధారణ సేవ సంఘం వారి ఆధ్వర్యంలో బుధవారం శ్రీ నూకాంబిక అమ్మవారి దేవస్థానం, పాలకమండలి ప్రాంగణంలో అమ్మవారి ఆలయ ప్రాంగణంలో ఉన్న పొంగల్ షెడ్లో ఏర్పాటు చేసిన అమ్మవారి ఆలయం సెట్లో గురుస్వామి పాలిమేర శ్రీను అధ్వర్యంలో ఉత్సవ విగ్రహ ప్రతిష్ట, కలశ ప్రతిష్ట ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ సందర్భంగా అనేకమంది భక్తులు నూకాంబిక మాలలు ధరించారు. అనంతరం దేవస్థాన చైర్మన్ కొణతాల మురళీకృష్ణ, ఈఓ మరియు సహాయ కమీషనర్ బండారు ప్రసాద్, ధర్మకర్తలు బుద్ధ నర్సింగరాజు, పీలా లక్ష్మి శ్రీనివాస రావు, ఆడారి ఉమా శ్రీనివాసరావు, కొండూరు రవీంద్రనాథ్, గొల్లపల్లి నర్సింగరావు, పాము అనురాధ సన్నిబాబు, కంటపల్లి శోభారాణి వెంకటరావు, మల్లవరపు ఈశ్వర్రావు, అర్చకులు యనమంద్ర శ్రీనివాస, శ్రీ నూకాంబిక మాలధారణ కమిటి సభ్యులు నూరిశెట్టి శ్రీను జగన్, కోలపర్తి శ్రీను, నూరిశెట్టి హృదయ్ తదితరులు పాల్గొన్నారు.

పోలింగ్ బూత్ ఏజెంట్లతో సమావేశం నిర్వహించిన కె.కె రాజు



విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ ఉత్తర నియోజకవర్గ పార్టీ కార్యాలయంలో విశాఖ ఉత్తర నియోజకవర్గ సమన్వయకర్త, రాష్ట్ర నేడ్ క్యాప్ చైర్మన్ కె.కె రాజు 48,53 వార్డులకు సంబంధించిన పోలింగ్ బూత్ ఏజెంట్లుతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీవీఎంసీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ పార్టీ మండల అధ్యక్షులు అల్లు శంకరరావు, 53వార్డు కార్పొరేటర్ బర్మత్ అలి, 48వార్డు ఇంచార్జ్ నీలి రవి, JCS నియోజక వర్గ కన్వీనర్ బగాతి విజయ్, JCS మండల కన్వీనర్ వసంతల అప్పారావు, 48, 53వార్డు బూత్ కన్వీనర్లు తదితరులు పాల్గొన్నారు.

దక్షిణం కందులకే

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): టిడిపి - జనసేన పొత్తులో భాగంగా విశాఖ దక్షిణ నియోజకవర్గం ఆ పార్టీ నాయకుడు, 32వ వార్డు కార్పొరేటర్ డాక్టర్ కందుల నాగరాజు ఎమ్మెల్యే సీటు ఇచ్చే అవకాశం ఉన్నట్లు స్పష్టంగా తెలుస్తుంది. నియోజకవర్గంలో పార్టీ బలోపేతం కోసం కోసం అహర్నిశలు కృషి చేస్తూ రోజు సుడిగాలి పర్యటనలు చేస్తూ ప్రజల కష్టసుఖాలు తెలుసుకుంటూ వారికి అండగా నిలుస్తున్న డాక్టర్ కందులు నాగరాజుకు దక్షిణ నియోజకవర్గం ఎమ్మెల్యే టికెట్ ఇచ్చే అవకాశాలు ఉన్నాయని తెలుస్తోంది. దీంతో నియోజకవర్గం పార్టీ నాయకులు, కార్యకర్తలు, ఆయన అభిమానులు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారు. బుధవారం నియోజకవర్గంలో 36వ వార్డు రంగరేజి ఏరికి చెందిన పెళ్లి కుమార్తె యశోదకు బంగారు తాళిబొట్టు, పట్టు బట్టలు అందజేశారు. సందర్భంగా ఆయన మాట్లాడుతూ తాను ఏమీ ఆశించకుండా జనసేన పార్టీలో చేరానని, పార్టీలో చేరినప్పటి నుంచి పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ స్ఫూర్తితో పలు సామాజిక సేవా కార్యక్రమాలను కొనసాగిస్తూ ప్రజా సమస్యలపై అలుపెరగని పోరాటం చేస్తున్నానని పీలైనంత మేరకు సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. వచ్చే ఎన్నికలలో విశాఖ దక్షిణ నియోజకవర్గం నుంచి ఎమ్మెల్యేగా సీటు వచ్చే అవకాశం ఉన్నట్లు తెలుస్తుంది అన్నారు. తనకు అవకాశం కల్పిస్తే ఖచ్చితంగా మెజార్టీ సీట్లతో గెలిచి తీరుతానని స్పష్టం చేశారు. నియోజకవర్గం లో జనసేనకు పూర్తిగా అనుకూలంగా ఉండని జనసేన కచ్చితంగా గెలిచే సీటని ఇక్కడ సీటు తనకే లభిస్తుందని ఆశిస్తున్నట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో 36వ వార్డు అధ్యక్షులు పడమటి శ్రీనివాస్, శ్రీనివాస్ రెడ్డి, (విజయవాడ), గణేష్, లలిత, అప్పారావు, హేమ, కుమారి, కందుల కేదార్నాథ్, కందుల బద్రీనాథ్, తదితరులు పాల్గొన్నారు.

ఇంటర్ హాల్ టికెట్ల నిరాకరణ పేరుతో వేధిస్తే కఠిన చర్యలకు సిఫారసులు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఫీజులు బకాయిలు, హాజరు సరిపడలేదన్న సాకుతో రాష్ట్రంలోని ఏ ఒక్క ఇంటర్మీడియట్ విద్యార్థికైనా హాల్ టికెట్ నిరాకరించినట్లు ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ దృష్టికొచ్చినా సంభందిత కార్పొరేట్, ప్రైవేటు కళాశాల గుర్తింపు రద్దుతో పాటు అయా యాజమాన్యాలపై వివిధ సెక్షన్ల క్రింద కేసులు నమోదు చేసేలా అన్ని జిల్లాల ఇంటర్మీడియట్ అధికారులకు సిఫారసులు చేసేందుకు కమిషన్ చైర్ పర్సన్ కేసిలి అప్పారావు నేతృత్వంలో సిద్ధంగా ఉన్నామని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ (ఎస్సిపిసిఆర్) సభ్యులు గొండు సీతారాం అన్నారు.

బుధవారం విడుదల చేసిన పత్రికా ప్రకటనలో సీతారాం మాట్లాడుతూ బాలల హక్కుల పరిరక్షణలో భాగంగా ఈ ఏడాది ఇంటర్మీడియట్ బోర్డ్ ప్రత్యేక వెబ్సైట్ ద్వారా నేరుగా హాల్ టికెట్లు జారీ ప్రక్రియ ప్రారంభించిందని దీనిని విద్యార్థులు, వారి తల్లిదండ్రులు గుర్తెరిగి ఈ వెబ్సైట్ ద్వారా హాల్ టికెట్లను పొందే వెసులుబాటు కల్పించిందని అన్నారు. కళాశాల యాజమాన్యాలు వేధింపులకు గురి చేస్తున్నట్లు ఫిర్యాదులుంటే apscpcr2018 @gmail.com మెయిల్కు పంపిస్తే చర్యలకు ఉపక్రమిస్తామని అన్నారు.

9వ వార్డులో అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎంవివి సత్యనారాయణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖ తూర్పు నియోజకవర్గం స్థానిక జీవీఎంసీ 9 వార్డు పరిధిలో విశాలాక్షి నగర్, దయాల్ నగర్, కొండవాలు ప్రాంతాల్లో కాలువలు, డ్రైనేజీలు, రోడ్లు పనులకు శంకుస్థాపన కార్యక్రమం బుధవారం పార్లమెంట్ సభ్యులు, తూర్పు నియోజకవర్గం వైసీపీ సమన్వయకర్త ఎంవివి సత్యనారాయణ వార్డ్ కార్పొరేటర్ ఉమ్మిడి స్వాతిదాసతో కలిసి నిర్వహించారు. జీవీఎంసీ నిధులైన కోటి 35 లక్షల రూల వ్యయంతో పోలీస్ క్వార్టర్స్ జంక్షన్ నుండి హనుమంతవాక జంక్షన్ వరకు బీటీ రోడ్డు నిర్మాణము, దయాల్ నగర్, బీచ్ రోడ్డు ప్రాంతాల్లో సిసి డ్రైన్లు నిర్మాణం కొరకు 76 లక్షల 35 వేల రూపాయల జీవీఎంసీ నిధులతో ఈ శంకుస్థాపన కార్యక్రమం నిర్వహించామని పార్లమెంట్ సభ్యులు ఎంవివి సత్యనారాయణ పేర్కొన్నారు. విశాఖ తూర్పు నియోజకవర్గంలో ఇప్పటివరకు ఇప్పటికే పలు అభివృద్ధి కార్యక్రమాలు కోట్ల రూపాయల వ్యయంతో ఏపీ సీఎం వైఎస్ జగన్మోహన్ రెడ్డి గారి ఆదేశాలతో అభివృద్ధి చేపట్టామని పేర్కొన్నారు. ఈరోజు శంకుస్థాపన కార్యక్రమం చేపట్టిన పనులను త్వరిత గతిన చేయాలని గుత్తే దారులకు ఎంవివి సత్యనారాయణ ఆదేశించారు. కార్యక్రమంలో జీవీఎంసీఏఈ క్రిధర్, వర్క్ ఇన్స్పెక్టర్ రమణ, మండల అధ్యక్షులు ఉమ్మడి దాస్, జోడుగుళ్ల పాలెం గ్రామ పెద్దలు ఉమ్మిడి అప్పారావు, కళ, శంకర్ అధిక సంఖ్యలో మహిళలు పార్టీ శ్రేణులు జవీఎంసీ సిబ్బంది పాల్గొన్నారు.

ఓటర్లకు అవగాహనా కార్యక్రమాలు

విజయనగరం: స్వీప్ కార్యక్రమంలో భాగంగా జిల్లాలో మార్చి 1 నుంచి ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను ముమ్మరం చేస్తామని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి తెలిపారు. స్వీప్ కార్యక్రమం షెడ్యూల్సు విడుదల చేశారు. ఓటర్లను చైతన్య పరిచే కార్యక్రమాల్లో రాజకీయ పార్టీలు భాగస్వాములు కావాలని కోరారు. ఎవిధ రాజకీయ పార్టీల ప్రతినిధులతో కలెక్టర్ తన ఛాంబర్లో బుధవారం సమావేశాన్ని నిర్వహించారు. ఓటర్ల జాబితాలో చేర్పులు, మార్పులు, తొలగింపులు, ఫిర్యాదులపై తీసుకున్నచర్యలపై చర్చించారు. పోలింగ్ కేంద్రాలను, కౌంటింగ్ సెంటర్లను ఖరారు చేసి, జాబితాను మార్చి 5వ తేదీలోగా పంపించాల్సి ఉంటుందని చెప్పారు. దీనికోసం త్వరలో మరోసారి రాజకీయ పార్టీలతో సమావేశాన్ని నిర్వహిస్తామని తెలిపారు.

ఈ సమావేశంలో ఇఆర్ఓలు, డివ్యుటీ తాశిల్దార్లు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు రొంగలి పోతన్న, కుటుంబ రావు, సరగడ రమేష్కుమార్, దయానంద్, సోములు, ఎన్నికల విభాగం సూపరింటెండెంట్ ప్రభాకరరావు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.



మధుమేహ వ్యాధిగ్రస్తులు దానిమ్మ తినొచ్చా? డాక్టర్లు ఏం చెబుతున్నారు

పండ్లు ఆరోగ్యకరం అనడంలో సందేహం లేదు. కానీ కొన్ని వ్యాధులు ఉన్నవారికి పండ్లు కొన్ని ప్రతికూల ప్రభావాలను కలిగిస్తాయి. మధుమేహ వ్యాధిగ్రస్తులకు మరియు మధుమేహం వచ్చే ప్రమాదం ఉన్నవారికి దానిమ్మ ఒక ఆరోగ్యకరమైన ఎంపిక, కానీ మితంగా తీసుకుంటే మాత్రమే. దానిమ్మపండు గురించి మరియు మధుమేహంపై వాటి ప్రభావాల గురించి మీరు తెలుసుకోవాలి.

దానిమ్మ ఎందుకు?

దానిమ్మలో సహజంగా పోషకాలు పుష్కలంగా ఉన్నాయి, ఇది మొత్తం ఆరోగ్యం, జీవక్రియ, రోగనిరోధక శక్తి మరియు చర్మ ఆరోగ్యాన్ని మెరుగు పరచడంలో సహాయపడుతుంది మరియు ఇన్సులిన్ నిరోధకతతో బాధపడుతున్న వారికి కూడా మంచిది.

మీ రోజువారీ ఆహారంలో దానిమ్మపండును చేర్చుకోవాలని సిఫార్సు చేయడానికి కారణం, ఆక్సీకరణ ఒత్తిడి మరియు వాపుతో పోరాడటానికి సహాయపడే అధిక యాంటీఆక్సిడెంట్ కంటెంట్. అంతే కాకుండా, ఇందులో రక్తం గడ్డకట్టడానికి మరియు ఎముకల ఆరోగ్యానికి సహాయపడే విటమిన్ K, కణ విభజనకు ఫోలేట్ మరియు రక్తపోటును నియంత్రించడానికి పొటాషియం వంటి ఖనిజాలు ఉన్నాయి.

అంతే కాకుండా, రాగి ఉనికి ఎర్ర రక్త కణాల నిర్మాణం మరియు జీవక్రియ విధులకు మద్దతు ఇస్తుంది. మీ రోజువారీ ఆహారంలో దానిమ్మను చేర్చుకోవడానికి మరికొన్ని కారణాలు ఉన్నాయి.

తక్కువ గ్లైసెమిక్ సూచిక

దానిమ్మలు తక్కువ గ్లైసెమిక్ ఇండెక్స్ కలిగి ఉంటాయి, అంటే అవి రక్తంలో చక్కెర స్థాయిలపై తక్కువ ప్రభావాన్ని చూపుతాయి. తక్కువ GI ఆహారాలు సాధారణంగా మధుమేహ వ్యాధిగ్రస్తులకు మంచివి ఎందుకంటే అవి రక్తంలో గ్లూకోజ్ నెమ్మదిగా పెరగడానికి కారణమవుతాయి.

యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి

దానిమ్మపండులో యాంటీఆక్సిడెంట్లు ఉంటాయి, ముఖ్యంగా పాలీఫెనాల్స్, మంటను తగ్గించడం మరియు గుండె ఆరోగ్యాన్ని మెరుగుపరచడం వంటి ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉండవచ్చు.

ఫైబర్ కంటెంట్

దానిమ్మ డైటరీ ఫైబర్ యొక్క మంచి మూలం, ఇది చక్కెర శోషణను మందగించడం మరియు ఇన్సులిన్ సెన్సిటివిటీని మెరుగుపరచడం ద్వారా రక్తంలో చక్కెర స్థాయిలను నియంత్రించడంలో సహాయ పడుతుంది.

విటమిన్లు మరియు ఖనిజాలు

దానిమ్మపండులో విటమిన్ సి మరియు కె పొటాషియం వంటి అవసరమైన విటమిన్లు మరియు ఖనిజాలు ఉన్నాయి, ఇవి మొత్తం ఆరోగ్యానికి మేలు చేస్తాయి.

తినాల్సిన మొత్తం

మధుమేహ వ్యాధిగ్రస్తులకు దానిమ్మపండు తినడ మంచిది, ఎందుకంటే మొత్తం పండ్లలో చక్కెర శోషణను మందగించే ఫైబర్ ఉంటుంది. మొత్తం పండు కంటే దానిమ్మ రసంలో చక్కెర ఎక్కువ మరియు ఫైబర్ తక్కువగా ఉండవచ్చు.

హెయిర్ ఫాల్ నుండి డాండ్రఫ్ వరకూ అన్ని సమస్యలకు ఉసిరికాయతో చెక్ పెట్టవచ్చు

జుట్టు సంరక్షణ అనేది నేడు చాలా మందికి ఆందోళన కలిగిస్తుంది. ముఖ్యంగా యువ కమ్యూనిటీకి, జుట్టు యొక్క అందాన్ని కాపాడుకోవడం మరియు తెల్ల జుట్టు రాలకుండా నిరోధించడం వంటి అనేక సమస్యలను ఎదుర్కొంటారు. ఈ రోజుల్లో అకాల గ్రేయింగ్, చుండ్రు వంటి సమస్యలు సర్వసాధారణం.

మీరు ఆల్ ఇన్ వన్ సొల్యూషన్ కోసం చూస్తున్నట్లయితే, గూస్బెర్రీ మీకు సహాయం చేస్తుంది. మీ జుట్టుకు ఉసిరికాయను ఉపయోగించడం ద్వారా, మీరు ఈ సమస్యలను కొంతవరకు నివారించవచ్చు. జుట్టు ఆరోగ్యంగా, ఒత్తుగా, దృఢంగా ఉండేందుకు గూస్బెర్రీని పురాతన కాలం నుంచి ఉపయోగిస్తున్నారు.

దీన్ని ఉపయోగించడం వల్ల జుట్టు రాలడం, చుండ్రు వంటి సమస్యలు పరిష్కారమవుతాయి. జుట్టుకు గూస్బెర్రీ వల్ల కలిగే ప్రయోజనాలు మరియు దానిని ఉపయోగించే కొన్ని మార్గాల గురించి ఇక్కడ తెలుసుకుందాం.

గూస్బెర్రీ అనేది మీ జుట్టును సుసంపన్నం చేయడానికి అవసరమైన ఖనిజాలు మరియు విటమిన్లను కలిగి ఉన్న పోషకాలు అధికంగా ఉండే సూపర్ ఫుడ్. ఉసిరికాయలోని అమైనో ఆమ్లాలు మీ జుట్టును బలపరుస్తాయి మరియు నష్టాన్ని సరిచేస్తాయి. ఉసిరికాయలో యాంటీఆక్సిడెంట్లు మరియు ఫైటో న్యూట్రియెంట్లు అధికంగా ఉంటాయి. ఉసిరికాయను రెగ్యులర్‌గా ఉపయోగించడం వల్ల జుట్టు సహజ రంగును కాపాడుకోవచ్చు.

ఉసిరికాయ హెయిర్ ప్యాక్

సహజంగానే, ఈ ప్యాక్ చాలా శక్తి వంతమైనది మరియు ప్రభావంతమైనది. ఇది దురద స్కాల్ప్, బల హీనమైన జుట్టు మరియు చుండ్రు చికిత్సలో అద్భుతాలు చేయగలదు.

ఎలా చేయాలి?

మీకు కావలసిందల్లా 7-8 మీడియం సైజు ఉసిరికాయలు మరియు కొంచెం నీరు. విత్తనాలను తీసివేసిన తరువాత, గూస్బెర్రీని ముక్కలుగా కట్ చేసుకోండి. కొంచెం నీళ్లు పోసి కలపాలి. దీన్ని మెత్తగా పేస్ట్‌లా చేసి ఒక గిన్నెలోకి మార్చుకోవాలి. స్ప్రే బాటిల్‌తో మీ జుట్టును తడి చేయండి. ఈ పేస్ట్‌ను మీ చేతులను ఉపయోగించి తలపై మరియు జుట్టుకు రాయండి. 15-20 నిమిషాల తరువాత, మీ జుట్టును నీటితో కడగాలి.

ఉసిరికాయ పొడి హెయిర్ ప్యాక్:

గూస్బెర్రీ సీజనల్ ఫ్రూట్. ఇది సంవత్సరంలో నిర్దిష్ట సమయాల్లో మాత్రమే అందుబాటులో ఉంటుంది. అందుచేత ఉసిరికాయను ఎండబెట్టి మెత్తగా నూరి ఏడాది పొడవునా ఉపయోగించడం ఉత్తమం. ఆమ్లా పొడి మీ జుట్టుకు అనేక ప్రయోజనా లను అందిస్తుంది మరియు జుట్టు రాలడం, బూడిద జుట్టు, చుండ్రు మరియు పొడి వంటి వివిధ జుట్టు సమస్యలను పరిష్కరిస్తుంది. డీప్ కండిషనింగ్ ట్రీట్‌మెంట్‌గా పనిచేసే తేనెతో ఆమ్లా పొడిని ఉపయోగించి బేసిక్ హెయిర్ ప్యాక్‌ను ఎలా తయారు చేయాలో చూద్దాం.

ఎలా చేయాలి

ఒక గిన్నెలో అమ్లా పొడి - 1 కప్పు మరియు తేనె - 2 స్పూన్లు జోడించండి. కొద్దిగా నీరు పోసి మెత్తగా పేస్ట్ చేయడానికి బాగా కలపండి. మీ జుట్టును తడి చేసి, ఈ పేస్ట్‌ను తలపై అప్లై చేయండి. 1 గంట పాటు జుట్టును గుడ్డతో కప్పి, తేలికపాటి క్లెన్సర్ మరియు నీటితో ప్యాక్‌ను కడగాలి.

ఉసిరికాయ మరియు గుడ్డు హెయిర్ ప్యాక్:

గూస్బెర్రీ మరియు గుడ్డు హెయిర్ మాస్క్ పొడిబారడం, విరగడం మరియు జుట్టు నష్టంతో పోరాడటానికి ఒక గొప్ప చికిత్స. గుడ్డు సొనలో ప్రోటీన్లు పుష్కలంగా ఉంటాయి, ఇవి డ్యామేజ్‌ని రిపేర్ చేస్తాయి మరియు జుట్టు నిర్మాణాన్ని మెరుగుపరుస్తాయి. గుడ్డు మరియు గూస్బెర్రీ కలయిక మీ జుట్టుకు అవసరమైన పోషకాలను అందిస్తుంది. ప్రోటీన్లను బలోపేతం చేయడంతో పాటు, ఉసిరికాయ మరియు గుడ్డు మీ జుట్టును సిల్కీ స్మూత్‌గా మార్చుతాయి.

ఎలా చేయాలి?

దీనికిఅమ్లా పొడి - 3 స్పూన్లు మరియు గుడ్డు పచ్చసొన - 1. ఒక గుడ్డు పచ్చసొన సరిపోతుంది. మృదువైన అనుగుణ్యతను పొందడానికి దానికి కొంత అమ్లా పొడిని వేసి బాగా కలపాలి. దీన్ని మీ జుట్టు మరియు తలపై అప్లై చేయండి. 40 నిమిషాల తర్వాత చల్లటి నీటితో జుట్టును కడగాలి.

ఉసిరికాయ మరియు పెరుగు:

ఉసిరికాయ మరియు పెరుగు జుట్టు రాలడం మరియు చుండ్రుకు మంచి నివారణ. పెరుగు మరియు ఉసిరికాయలో ఉండే యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు దురద మరియు స్కాల్ప్ ఇరిటేషన్‌ను తగ్గిస్తాయి. ఈ రెండు పదార్థాలలోని కొవ్వు ఆమ్లాలు మీ జుట్టును లోతుగా పోషించి మృదువుగా చేస్తాయి. ఈ హెయిర్ మాస్క్ పొడి మరియు చుండ్రుకు గురయ్యే జుట్టు ఉన్నవారికి సరిపోతుంది.

ఎలా చేయాలి

అమ్లా పొడి - 2 టీస్పూన్లు మరియు పెరుగు - 3 టీస్పూన్లతో మెత్తని పేస్ట్ చేయండి. ఈ మిశ్రమాన్ని మీ జుట్టు మరియు తలకు అప్లై చేయండి. 30 నిమిషాలు వదిలేయండి. తర్వాత ప్యాక్‌ని చల్లటి నీటితో కడగాలి.

ఈ పాలు తాగితే బరువు తగ్గడమే కాదు, గుండె కూడా ఆరోగ్యంగా ఉంటుంది

పిస్తా పప్పులు. వీటిని చూడగానే చటుక్కున రెండు పప్పులు తీసుకుని నోట్లో వేసుకుంటూ ఉంటాం. చాలామంది రోజువారీ డైట్‌లోనూ పిస్తా పప్పులను యాడ్ చేసుకుంటూ ఉంటారు. ఇది టేస్టీగా ఉండటమే కాదు, హెల్తీ కూడా. దీనిలో ప్రోటీన్, ఫైబర్, కాల్షియం, ఐరన్ -3.92, మెగ్నీషియం -121, ఫాస్పరస్, జింక్, పొటాషియం, సిలికాన్స్, విటమిన్ సి, ఏ, కె, ఇ, బి6, బి1, బి2, బి3, బి9 వంటి పోషకాలు పుష్కలంగా ఉంటాయి. పిస్తా పాలను మన రోజువారీ డైట్‌లో చేర్చుకుంటే అనేక ఆరోగ్య ప్రయోజనాలు పొందవచ్చని నిపుణులు అంటున్నారు.

గుండె ఆరోగ్యంగా ఉంటుంది పిస్తా పాలలో మోనోశాచురేటెడ్ కొవ్వులు, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇవి చెడు కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడానికి సహాయపడతాయి, మంచి కొలెస్ట్రాల్ లెవల్స్ పెంచుతుంది. పిస్తా పాలు తరుచు తాగితే గుండె జబ్బుల ప్రమాదం తగ్గుతుంది.

బరువు కంట్రోల్‌లో ఉంటుంది వేరే నట్స్‌తో పోలిస్తే పిస్తా పాలలో కేలరీలు, కొవ్వు తక్కువగా ఉంటాయి. బరువు తగ్గాలనుకునే వారికి ఇవి బెస్ట్ ఆప్షన్. పిస్తా పాలు కేలరీల ఇన్‌టేక్ తగ్గిస్తాయి. బరువును కంట్రోల్‌లో ఉంచడానికి సహాయపడతాయి.

ఎముకలు బలంగా ఉంటాయి ఎముకలు బలంగా ఉండాలంటే మన శరీరంలో తగినంత కాల్షియం ఉండాలి. కాల్షియం లోపిస్తే ఎముకలు బలహీనం కావడంతోపాటు ఆస్టియో పోరోసిస్ లాంటి అనారోగ్యాలు వస్తాయి. పిస్తాలో కాల్షియం పుష్కలంగా ఉంటుంది. పిస్తా పాలు ఆరోగ్యకరమైన, బలవర్ధకమైన ఆహారం. మీ ఎముకలను ఆరోగ్యంగా ఉంచడానికి తరచు పిస్తా పాలు తీసుకోండి.

జీర్ణక్రియ ఆరోగ్యంగా ఉంటుంది పిస్తా పాలలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఇది జీర్ణక్రియను ప్రోత్సహించడానికి, పేగు కదలి కలను మెరుగపరచడానికి పిస్తా తోడ్పడుతుంది. మలబద్ధకం వంటి జీర్ణ సమస్యలను నివారించడానికి పిస్తా పాలు సహాయపడతాయి.

ఇమ్యూనిటీ బూస్ట్ చేస్తుంది పిస్తా పాలలో యాంటీఆక్సిడెంట్లు, విటమిన్లు, మినరల్స్ పుష్కలంగా ఉంటాయి. ఇవి రోగనిరోధక శక్తిని మెరుగపరుస్తాయి, అనారోగ్యాల నుంచి రక్షిస్తాయి.

చర్మం ఆరోగ్యంగా ఉంటుంది పిస్తా పాలలోని విటమిన్లు, మినరల్స్ చర్మ ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి తోడ్పడతాయి. ఈ పోషకాలు మీ చర్మం మరింత కాంతివంతంగా, యవ్వనంగా కనిపించేలా చేస్తాయి.

కండరాల పునరుద్ధరణకు సహాయపడుతుంది పిస్తా పాలలోని ప్రోటీన్ కంటెంట్ కండరాల పెరుగుదలకు, వ్యాయామం తర్వాత మరమ్మతులకు సహాయపడుతుంది.

శక్తిని ఇస్తుంది పిస్తా పాలలోని విటమిన్ బి, ఐరన్ శరీర శక్తి స్థాయిలను పెంచడానికి తోడ్పడుతుంది. అలసట, నిస్సత్తువను దూరం చేస్తాయి.

బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్‌లో ఉంచుతుంది పిస్తా పాలలో గ్లైసెమిక్ ఇండెక్స్ తక్కువగా ఉంటుంది. ఇది ఆహారంలోని గ్లూకోజ్‌ను రక్తంలోకి నెమ్మదిగా విడుదల చేస్తుంది. పిస్తా పాలు తాగితే, బ్లడ్ షుగర్ లెవల్స్ కంట్రోల్లో ఉంటాయి.

కంటి ఆరోగ్యానికి మేలు చేస్తుంది పిస్తా పాలలో విటమిన్ ఇ, యాంటీఆక్సిడెంట్లు పుష్కలంగా ఉంటాయి. ఇది వయస్సు సంబంధిత మచ్చల క్షీణత, కంటిశుక్లం నుంచి కళ్లను రక్షించడానికి సహాయపడుతుంది.

కంటి ఒత్తిడి తగ్గించే ఆయుర్వేద మూలికలు



ప్రస్తుత రోజుల్లో కళ్లపై ఒత్తిడి పెరిగిపోతోంది. ఫోన్‌లు, డిజిటల్ స్క్రీన్‌లు ఎక్కువగా వాడటం, ఎక్కువసేపు డ్రైవింగ్ చేయడం, కాలుష్యం వంటి కారణాల వల్ల కళ్లపై ఒత్తిడి ఎక్కువ అవుతోంది. కళ్లపై ఒత్తిడి తగ్గించి, కంటిని ఆరోగ్యంగా ఉంచుకోవడం చాలా ముఖ్యం. మన కంటి ఒత్తిడిని తగ్గించడానికి ఆయుర్వేద మూలికలు సహాయ పడతాయి. ఈ మూలికలు శరీరానికి పోషణ అందిస్తాయి, ఇన్ఫ్లమేషన్‌ను తగ్గిస్తాయి, రక్తప్రసరణను మెరుగుపరచడానికి తోడ్పడతాయి, కళ్లకు ఉపశమనం కలిగించడం ద్వారా కంటి ఒత్తిడి తగ్గిస్తాయి.

త్రిఫల త్రిఫలాలు అంటే ఉసిరికాయ, తానికాయ, కరక్కాయ. వీటితో చేసిన చూర్ణం మనకి మార్కెట్‌లో దొరుకుతుంది. ఇది కళ్లను శుభ్రపరచడానికి, శరీరంలో మంటను తగ్గించడానికి, కంటి కండరాలను సడలించడానికి సహాయ పడుతుంది. అంతేకాదు, ఫ్రీ రాడికల్స్ నుంచి కంటి కణాలను రక్షిస్తుంది. దీన్ని గోరువెచ్చని నీళ్లలో మిక్స్ చేసి తాగినా, నీళ్లలో త్రిఫల పొడి మిక్స్ చేసి తాగినా కళ్లకు ఉపశమనం లభిస్తుంది.

కలబంద కలబందలో శీతలీకరణ గుణాలు ఉంటాయి, ఇవి కంటిని రిలాక్స్ చేస్తాయి. కలబంద గుజ్జు కంటి ఒత్తిడిని దూరం చేస్తాయి. కలబంద గుజ్జును కళ్ల చుట్టూ అప్లై చేసి 15 నిమిషాల పాటు ఆరనివ్వండి. ఆ తర్వాత దీన్ని నున్నితంగా శుభ్రం చేసుకోవాలి.

రోజ్ వాటర్ కళ్లకు రోజ్ వాటర్ అప్లై చేయడం వల్ల అవి రిఫ్రెష్ అవుతాయి. రోజ్ వాటర్ కళ్లను రియాక్టివేట్ చేస్తుంది. కంటి ఒత్తిడిని దూరం చేయడానికి, కాటన్ ప్యాడ్‌లను రోజ్ వాటర్‌లో ముంచి కళ్లపై 10 నుంచి 15 నిమిషాల పాటు ఉంచండి. ఇలా రోజూ నిద్రపోయే ముందు చేస్తే కళ్లు రిలాక్స్ అవుతాయి.

కీరా దోస కీరా దోసలో శీతలీకరణ ప్రభావాలు ఉంటాయి. ఇవి కంటి ఒత్తిడిని తగ్గిస్తాయి. దోసకాయ ముక్కలను కళ్లపై 10 - 15 నిమిషాలు పెట్టి ఉంచుకోవాలి.

ఉసిరికాయ ఉసిరికాయలో విటమిన్ సి, యాంటీ ఆక్సిడెంట్లు పుష్కలంగా ఉన్నాయి. ఇవి కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడతాయి. ఉసిరికాయ తీసుకుంటే కంటి ఆరోగ్యానికి మేలు జరుగుతుంది.

సోంపు సోంపు గింజలు కళ్లకు ఒదార్పును ఇస్తాయి, కంటి ఒత్తిడిని తగ్గిస్తాయి. సోంపు గింజలను పొడి చేసి వేడి నీళ్లలో వేసుకుని తాగితే కళ్ల ఒత్తిడి తగ్గుతుంది.

నెయ్యి పడుకునే ముందు కొన్ని చుక్కల వెచ్చని, క్లియర్ చేసిన నెయ్యిని కళ్లకు అప్లై చేస్తే కంటి ఒత్తిడి, కళ్లు పొడిబారడం వంటి సమస్యలు దూరం అవుతాయి.

బ్రహ్మి బ్రహ్మిని మెస్మెరిజం అని కూడా పిలుస్తుంటారు. ఇది కంటి ఒత్తిడిని తగ్గించడానికి, కంటి ఆరోగ్యాన్ని మెరుగుపరచడానికి సహాయపడుతుంది. వేడి నీళ్లలో మిక్స్ చేసి తాగితే కంటి ఆరోగ్యానికి మంచిది.

నిమ్మరసంలో ఈ గింజను కలుపుకుని తాగితే 15 రోజుల్లో బరువు తగ్గడం గ్యారెంటీ?

బరువు తగ్గడానికి చాలా మంది అనేక మార్గాలను అనుసరిస్తారు. కానీ, అందరూ అంత తేలిగ్గా బరువు తగ్గలేరు. అయితే, ఈజీగా బరువు తగ్గడానికి కొన్ని సహజ మార్గాలు ఉన్నాయి. వాటిని అనుసరించడం వల్ల ఎలాంటి సైడ్ ఎఫెక్ట్స్ లేకుండా బరువు తగ్గవచ్చు. అలాంటి ఇంటి చిట్కాలలో అధిక బరువును తగ్గించడంలో చియా సీడ్స్ ఎంతో కీలక పాత్ర పోషిస్తాయి. ఈ చియా సీడ్స్‌ని నీళ్లలో కానీ లేదా యోగర్ట్‌లో కానీ నానబెట్టిన తినడం వల్ల ఏటిలో అధిక మోతాదులో ఉండే ఫైబర్, రిచ్ ప్రోటీన్ శరీరానికి బలాన్ని ఇవ్వడమే కాకుండా ఎక్కువసేపు పొట్ట నిండుగా ఉన్న భావన కల్పిస్తాయి. అంటే ఒక్క ముక్కలో చెప్పాలంటే మోతాదుకి మించి తినే అలవాటుకి దూరం చేసి బరువు తగ్గించేందుకు చియా సీడ్స్ సహాయ పడతాయన్నమాట. అయితే, నిమ్మరసంతో చియా సీడ్స్ ఎలా తినాలి.

బరువు తగ్గడానికి లెమన్ వాటర్ ఒక ముఖ్యమైన హోం రెమెడీ. చియా గింజలతో లెమన్ వాటర్ మిక్స్ చేయడం వల్ల బరువు తగ్గడానికి మంచి రెమెడీగా పనిచేస్తుంది. నిమ్మకాయ నీటిలో సిట్రిక్ యాసిడ్ ఉంటుంది. ఇది కొలెస్ట్రాల్ స్థాయిలను తగ్గించడంలో సహాయపడుతుంది. చియా విత్తనాలలో ఫైబర్ ఉంటుంది. ఈ రెండూ కలిసి త్వరగా బరువు తగ్గడంలో సహాయ పడతాయి. ఇందుకోసం ముందుగా ఒక గిన్నెలో చియా సీడ్స్, నీరు వేయండి. పునీనా అకులు, నిమ్మరసం, తేనె కలపండి. ఇది 20 నుంచి 30 నిమిషాల తర్వాత పదార్థాలన్నీ మరోసారి కలపండి. అది కొద్దీగా జెల్లీలా తయారవుతుంది. అప్పుడు ఇక తాగడమే.

చియా విత్తనాలను నీటిలో నానబెట్టినప్పుడు జెల్‌గా మారుతుంది. ఇది శరీరంలోని కొవ్వును కరిగిస్తుంది. ఇది శరీరం నుండి వ్యర్థాలను, కొవ్వును తొలగించడానికి పనిచేస్తుంది. చియా గింజలను నిమ్మరసంలో కలిపి తాగడం వల్ల పొట్ట శుభ్రపడుతుంది. ఇవి జీవక్రియను పెంచుతాయి. ఆహారంలో జీర్ణశక్తిని పెంచుతుంది. ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది.

ఇలాంటి తేనీటిని అలవాటుగా చేసుకుంటే ఆరోగ్యంతో పాటు అందం మీ సొంతం

ప్రస్తుతం చాలా మంది అధిక బరువు సమస్యతో ఇబ్బంది పడుతున్నారు. బరువు తగ్గించుకునేందుకు ఎన్నో ప్రయత్నాలు చేస్తున్నారు. అయితే, మీరు కూడా బరువు తగ్గాలని ప్రయత్నిస్తున్నారా? అయితే మీరు రోజ్ టీ గురించి తప్పక తెలుసుకోవాలి. కేవలం బరువు తగ్గేందుకు మాత్రమే కాదు, ఈ టీ మీ ఆరోగ్యాన్ని కూడా మెరుగు పరుస్తుంది. శారీరకంగానే కాదు మానసికంగా కూడా దృఢంగా ఉండేలా చేస్తుంది. అలాంటి రోజ్ టీని రోజూ తాగడం వల్ల ఎలాంటి ఆరోగ్య ప్రయోజనాలు అందుతాయో తెలుసా? రోజ్ టీ ఎలా తయారు చేయాలి? లాభాలు ఏంటి?

రోజ్ టీ తయారు చేయడం చాలా సులభం. దీనికి ఎక్కువ పదార్థాలు అవసరం లేదు. గులాబీ రేకులను నీటిలో మరిగించి నేరుగా తాగవచ్చు. లేదా టీ పొడి, గులాబీ రేకులు వేసి ఉడయాన్నే డికాక్షన్ చేసుకుని సేవించవచ్చు. సాధారణ టీలా కాకుండా ఇది ఆరోగ్యకరమైనది. బరువు తగ్గడంలో ఈ టీ చాలా ఎఫెక్టివ్ గా పనిచేస్తుంది. అలాగే, ఇది అనేక ఆరోగ్య ప్రయోజనాలను కలిగి ఉంది. దీన్ని రెగ్యులర్‌గా తీసుకోవడం వల్ల చర్మం, జుట్టు ఆరోగ్యంగా ఉంటాయి. ఇందులో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు జీర్ణక్రియకు కూడా సహకరిస్తాయి.

బరువు తగ్గడంలో సహాయాలు: రోజ్ టీలో ఉండే యాంటీ ఆక్సిడెంట్, యాంటీ ఇన్‌ఫ్లమేటరీ లక్షణాలు బరువు తగ్గడంలో సహాయపడతాయి. ఇది జీర్ణశక్తిని పెంచుతుంది. ఇది బరువు తగ్గడానికి దారితీస్తుంది. అలాగే, ఇది శరీరం నుండి విషాన్ని తొలగించడానికి సహాయ పడుతుంది. ఇది యూరినరీ ట్రాక్ట్ ఇన్ఫెక్షన్లను కూడా నివారిస్తుంది. కెఫెన్ కలిగిన టీల కంటే రోజ్ టీ చాలా ఆరోగ్యకరమైనది. ఇది మీ మొత్తం ఆరోగ్యాన్ని కాపాడుతుంది. రోగనిరోధక శక్తిని బలపరుస్తుంది. విటమిన్ సి పుష్కలంగా ఉన్న ఈ రోజ్ టీ వివిధ రకాల ఇన్ఫెక్షన్లతో పోరాడుతుంది.

రామచంద్ర అమ్మవారు అత్యంత మహిమాన్వితము

గంట్ల దంపతులు ప్రత్యేక పూజలు

పరవాడ, (విశాఖ సమాచారమ్): వాడ చీపురుపల్లి, దళాయిపాలెం పరిసర పలు గ్రామాల ప్రజల ఆరాధ్య దేవత శ్రీ రామచంద్ర అమ్మవారు అత్యంత మహిమాన్వితులని సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు, విశాఖ అంతర్జాతీయ విమానాశ్రయం సలహా మండలి సభ్యులు, జాతీయ జర్నలిస్టుల సంఘం కార్యదర్శి గంట్ల శ్రీను బాబు కొనియాడారు. మంగళవారం అమ్మవారిని శ్రీనుబాబు దంపతులు దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. పసుపు, కుంకుమలు సమర్పించారు. భక్తులు ముడుపులు, మొక్కుబడులు చెల్లించుకున్నారు. అమ్మవారు కోరిన కొర్కెలు తీర్చే కల్ప వల్లిగా శ్రీను బాబు అభివర్ణించారు.

"కామోత్సవ దహనం" పుస్తక ఆవిష్కరణ

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): గత మూడున్నర దశాబ్దాలు పైగా రాష్ట్రవ్యాప్తంగా వివిధ మీడియాలలోని అక్షిల - అభ్యంతరకర ధోరణులపై ఎన్నో పోరాటాలు జరిపామని అక్షిలతా ప్రతిఘటన వేదిక రాష్ట్ర అధ్యక్షులు ఈదర గోపిచంద్ చెప్పారు.

వాటిలో మొదటి ఘట్టం 1987-94 మధ్య గుంటూరు శేషేంద్ర శర్మ రాసిన అక్షిల వివాదాస్పద సీరియల్ పై జరిగిన న్యాయ - సాహితీ పోరాటమని, ఈ పోరాట చరిత్రను ఇటీవలే "కామోత్సవ దహనం" పేరిట పుస్తకంగా వెలువరించామని ఆయన తెలిపారు.

స్థానిక జీవీఎంసీ భవనం ఎదుట గాంధీ బొమ్మ వద్ద పలువురు సాహితీవేత్తలు, ప్రజాసంఘాల నేతల ఆధ్వర్యంలో ఈ పుస్తక ఆవిష్కరణ బుధవారం ఉదయం జరిగింది.

1989-91లో విశాఖలో అసభ్య సినిమా "లేనెటీగ" షూటింగ్‌ను అడ్డుకుని హైకోర్టులో రిట్ వేసి విడుదల ఆపించామన్నారు.

పక్షల డిమాండ్స్:

ప్రస్తుతం టీవీలో, సామాజిక మాధ్యమాల్లో పెచ్చరిల్లుతున్న అక్షిల విషసంస్కృతిని, మూఢనమ్మకాలను ప్రభుత్వం అరికట్టాలని పక్షలు డిమాండ్ చేశారు.

బాలవికాస్ ఫౌండేషన్ గౌరవ అధ్యక్షులు నరవ ప్రకాశరావు, తెలుగు దండు ఉద్యమ నేత పరవస్తు ఫణిశయన సూరి, భారత నాస్తిక సమాజం అధ్యక్షులు తుంపాల శ్రీరామమూర్తి, అక్షిలతా ప్రతిఘటన వేదిక విశాఖ ప్రతినిధి రామనాథం రమేష్ బాబు, నాటక కళా పరిషత్ ప్రధాన కార్యదర్శి వలి నాంచారయ్య, చెన్నా మధుబాబు తదితరులు పాల్గొన్నారు.

మద్యం బాబు ఆగడాలను అరికట్టాలి

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం వాడచీపురుపల్లి నుండి విస్సన్న పేట వెళ్లే రోడ్డు మార్గంలో పగలు, రాత్రి తేడా లేకుండా మందు బాబులు రోడ్డు ప్రక్కన మద్యం సేవిస్తూ అటుగా వెళ్లే మహిళలు, పిల్లలను ఇబ్బంది పెడుతున్నారని, మందుబాబులు ఆగడాలను అరికట్టాలని స్థానికులు పోలీసు వారిని విజ్ఞప్తి చేస్తున్నారు.

మద్యం మత్తులో అతివేగంగా, అడ్డదారిలో వాహనములను నడుపుతూ వృద్ధులను, ప్రజలను ప్రమాదములకు గురి చేస్తున్నారు. కావున పోలీస్, పంచాయితీ వారు తగు నివారణ చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుచున్నారు.

సూపర్ 6 పథకాల వివరణ

పద్మనాభం, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షులు నారా చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్‌లో ప్రవేశపెట్టబోయే సూపర్ 6 పథకాల కార్యక్రమంలో భాగంగా తునిపాలం మరియు అనంతవరం గ్రామాల్లో పద్మనాభం మండల తెలుగుదేశం పార్టీ నాయకులు కాళ్ళ నగేష్ కుమార్ ఆధ్వర్యంలో తెలుగుదేశం పార్టీ నాయకులకు, కార్యకర్తలకు, యువతకు బాబు సూపర్ 6 ప్రయోజనాలు గురించి వివరించడం జరిగింది. ఇంటింటి ప్రచారం కొరకు దిశా నిర్దేశం చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో పార్టీ సీనియర్ నాయకులు, సిద్ధానాతి వెంకట్రావు అనంతపరం మాజీ ఎంపిటిసి అప్పలసూరి నారాయణ కార్యకర్తలు పాల్గొన్నారు.

స్టీల్‌ప్లాంట్ ప్రైవేటీకరణ ఆపాలని కోరుతూ మార్చి 3న మహాపాదయాత్ర

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): కేంద్ర బిజెపి మోడీ ప్రైవేటీకరణ విధానాలకు నిరసనగా విశాఖ స్టీల్‌ప్లాంట్ రక్షణ కొరకు మార్చి 3వ తేదిన జరుగుతున్న మహాపాదయాత్రను జయప్రదం చేయవలసినదిగా సిఐటియు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి సిహెచ్.నరసింగరావు పిలుపునిచ్చారు. జగదాంబ సిఐటియు ఆఫీస్‌లో సిఐటియు విశాఖ జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్.కె.ఎస్.వి. కుమార్‌తో కలసి ప్రెస్‌మీట్‌లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం స్ట్రాటజిక్ సెల్ పేరుతో నూటికి నూరు శాతం విశాఖ స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటుపరం చేయాలని గత 3సంవత్సరాల నుండి తీవ్రంగా ప్రయత్నిస్తోందన్నారు. కానీ కార్మికులు, ప్రజలు పోరాట ఫలితంగా అది సాధ్యం కాలేదన్నారు. సొంత గనులు కేటాయించకపోవడం, ప్రతిష్టాత్మకమైన బిఎఫ్-3ని మూసివేయడం, ముడిసరుకులు సరఫరా చేయకపోవడం వలన కావాలనే స్టీల్‌ప్లాంట్‌ను నష్టాల ఊబిలోనికి నెట్టాలని ప్రయత్నిస్తోందన్నారు.

భారత ప్రధాని నరేంద్ర మోడీ మార్చి 1వ తేదిన విశాఖ పర్యటనకు వస్తారని మొఖం చెల్లక తన పర్యటన వాయిదా వేసుకున్నారన్నారు. పాలవరం ప్రాజెక్ట్ నిర్మాణానికి నిధులు కేటాయించకుండా, విశాఖ కేంద్రంగా రైల్వే జోన్, విభజన చట్టంలో పేర్కొన్న ఏ ఒక్క హామీని అమలు పర్చకుండా విశాఖకు ఎలా వస్తారని ప్రశ్నించారు. స్టీల్‌ప్లాంట్ రక్షణ కోసం మార్చి 3 తేదిన ఉదయం 6గంటలకు కూర్మన్నపాలెం దీక్షా శిబిరం నుండి జివియంసి గాంధీ విగ్రహం వద్ద శిబిరం వరకు ఉక్కు పరిరక్షణ పోరాట కమిటీ ఆధ్వర్యంలో మహాపాదయాత్ర జరుగుతుందని దీనిలో ప్రజలు, కార్మికులు పెద్దఎత్తున పాల్గొని సంఘీభావం తెలపాలని కోరారు.

బిజెపి రాష్ట్ర అధ్యక్షురాలు పురందేశ్వరి రోజుకోక ప్రకటనతో ప్రజలను గందరగోళం పరుస్తుందన్నారు. స్టీల్‌ప్లాంట్‌ను ప్రైవేటీకరణ చేయబోమని, ప్లాంట్ అభివృద్ధి పరుస్తామని చెప్పడం ఎంత వరకు కరక్ట్‌న్నారు. ఇదే ప్రకటన ప్రధాని ఎందుకు చేయడం లేదన్నారు. స్టీల్‌ప్లాంట్‌పై చిత్తశుద్ధి వుంటే స్టీల్‌ప్లాంట్‌కు సొంతగనులు కేటాయించాలని కోరారు. రానున్న ఎన్నికల్లో ప్రైవేటీకరణ విధానాలను అమలు చేస్తున్న బిజెపిని చిత్తుగా ఓడించాలని కోరారు.

మహారాజ ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్స్ (మిమ్స్) : విజయనగరం జిల్లా మిమ్స్ హాస్పిటల్‌లో పనిచేస్తున్న కార్మికుల సమస్యలు పరిష్కరించమని గత నెల రోజుల నుండి పోరాడుతుంటే యాజమాన్యం మొండిగా వ్యవహరిస్తూ 350 మంది కార్మికులను బయటకు నెట్టివేసిందన్నారు. కేవలం యూనియన్ పెట్టుకున్నారని అక్కసుతోనే వీరందరినీ నెట్టివేసింది. హాస్పిటల్‌లో యూనియన్ ఉండకూడదని, యూనియన్ నాయకులతో మాట్లాడబోమని, బయట వారు నాయకులుగా ఉండకూడని మొండిగా వ్యవహరిస్తోంది. హాస్పిటల్‌లో రోగుల సమస్యలను కూడా పట్టించుకోవడం లేదు. కార్మికులతో చర్చించటం లేదు. లేబర్ అధికారులు, ప్రభుత్వ అధికారులు యాజమాన్యంతో కుమ్మకై కార్మికుల పొట్టలు కొడుతున్నారన్నారు. మిమ్స్ యాజమాన్యం మొండి పట్టుదలకు పోకుండా కార్మికులతో చర్చలు జరిపి తక్షణమే సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేసారు. మిమ్స్ కార్మికుల పోరాటానికి రాష్ట్ర వ్యాప్తంగా నేడు 29-02-2024న సంఘీ భావం తెలపాలని కోరారు.

భవన నిర్మాణ కార్మికుల నిరసన

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): భవన నిర్మాణ కార్మికుల రెండు రోజులు నిరసన కార్యక్రమంలో భాగంగా కే. నర్సింగరావు ఆధ్వర్యంలో పవర్ స్టేషన్ ఎదురుగా జవహర్ రోడ్‌లో భవన నిర్మాణ కార్మికులచే నిరసన కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో సిటు జిల్లా కార్యదర్శి సుబ్బారావు మాట్లాడుతూ భవన నిర్మాణ కార్మికులకు సంబంధించిన సజ్జన తిరిగి పునరుదించాలని, బకాయి పడ్డ బిల్లులు కార్మికులకి వెంటనే విడుదల చేయాలని, భవన నిర్మాణ కార్మికుల తాలూక సజీలో వాడుకున్న డబ్బులు తిరిగి రాష్ట్ర ప్రభుత్వం చెల్లించాలని డిమాండ్ చేశారు. అలా చేయని యెడల రాష్ట్రవ్యాప్తంగా నిరసనలు ఉధృతం చేసి అమరావతిలో ఈ నిరసన కార్యక్రమం చేపడతామని ప్రభుత్వానికి హెచ్చరించారు. సిఐటియు జగదాంబ ప్రధాన కార్యదర్శి చంద్రమౌళి, నిర్మాణ కార్మిక సంఘం నాయకులు సూరప్పారావు నాయుడు మరియు మహిళలు, పెద్ద సంఖ్యలో కార్మికులు ఈ నిరసనలో పాల్గొన్నారు.

పోతురాజు విగ్రహ నిర్మాణం కొరకు లక్ష 116 రూపాయలు

విరాళం అందజేసిన చలపతిరావు దంపతులు

పరవాడ, (విశాఖ సమాచారమ్): అనకాపల్లి జిల్లా పరవాడ మండలం రావాడ పంచాయతీ శివారు జల్లిలపాలెం శ్రీ శ్రీ శ్రీ మరిడి మాంబ అమ్మవారి ఆలయం పోతురాజు విగ్రహం నిర్మాణం కొరకు పరవాడ గ్రామానికి చెందిన తేలు చలపతి రావు సత్యవతి దంపతులు లక్ష 116 రూపాయలను బుధవారం ఆలయ కమిటీ చైర్మన్ మాణిక్యంకు టిడిపి మండల పార్టీ అధ్యక్షులు వియ్యవు చిన్న చేతుల మీదుగా అందజేశారు. ఈ కార్యక్రమంలో సాపల్లి జోగి నాయుడు, మేడి శెట్టి సోమునాయుడు, పితాని అప్పారావు, మేడి శెట్టి శంకర్, పాలవరపు నాగరాజు, పితాని శ్రీనివాస్, పాలవరపు అప్పారావు, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి ముమ్మర ఏర్పాట్లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): పూర్ణామార్కెట్ సమీపంలోని శ్రీ దుర్గాలమ్మ అమ్మవారి జాతరోత్సవానికి అన్ని ఏర్పాట్లు చేయాలని విశాఖపట్నం రెవిన్యూ డివిజనల్ అధికారి హుస్సేన్ సాహెబ్ తెలిపారు. దేవస్థానంలో జరిగిన సమన్వయ కమిటీ సమావేశానికి అయన ముఖ్యఅతిథిగా హాజరయ్యారు. వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులు, ముఖ్యంగా పోలీస్, రెవిన్యూ, అగ్నిమాపక శాఖ, జీవీఎంసీ, వైద్య ఆరోగ్యశాఖతో పాటు ఇతర శాఖల అధికారులు ఈ సమావేశానికి హాజరయ్యారు. మార్చి ఒకటి నుండి తొమ్మిదో తేదీ వరకు ఉత్సవాలు జరుగుతున్నందున ముఖ్యంగా ట్రాఫిక్ పోలీసులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ఎప్పటికప్పుడు ట్రాఫిక్‌ను క్లియర్ చేయాలని భక్తులకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలని పేర్కొన్నారు. ఉత్సవాల రోజుల్లో అగ్నిమాపక శాఖ ఒక శకటాన్ని ఆలయం వద్ద ఉంచాలని చెప్పారు. మార్చి 1న రాట ఉత్సవం, 7న తొలేళ్లు, 8న మహాశివరాత్రి వేడుకలు, 9న తొమ్మిదిన వార్షిక జాతర జరుగుతున్నందున జీవీఎంసీ పారిశుధ్య విభాగం ఎప్పటికప్పుడు ఆలయ పరిసరాలను పరిశుభ్రపరచాలని ఆదేశించారు. రెవిన్యూ, విద్యుత్ విభాగాల అధికారులు, సిబ్బంది అన్ని అంశాలలోనూ సహకరించాలని ముఖ్యంగా భక్తులు ఇటువంటి ఇబ్బందులు పడకుండా చూడాలని క్యూ లైన్లు సౌకర్యవంతంగా ఉండాలని పేర్కొన్నారు. వైద్య ఆరోగ్యశాఖ ప్రత్యేకంగా వైద్య శిబిరాలు ఏర్పాటు చేయాలని భక్తుల రద్దీని దృష్టిలో పెట్టుకొని దేవస్థానం సకల చర్యలు చేపట్టాలని ఆదేశించారు. ఈ సమావేశంలో వివిధ ప్రభుత్వ విభాగాల అధికారులతో పాటు దేవదాయ ధర్మాదాయ శాఖ సహాయ కమిషనర్ మరియు ఫెస్టివల్ ఆఫీసర్ కె.శోభ, ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ శేఖర్ బాబు, ధర్మకర్తల మండలి చైర్మన్ నాయని మల్లిబాబు మరియు ధర్మకర్తలు పాల్గొన్నారు.

గుడజాడ హైస్కూల్లో ఆకట్టుకున్న సైన్స్ ఫైర్

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): ఆసియాలో ప్రప్రదంగా నోబెల్ ప్రైజ్ గెలుపొందిన సర్ సివి రామన్ జ్ఞాపకార్థం స్థానిక గురజాడ హైస్కూల్లో బుధవారం సైన్స్ డే ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు సైన్సు ఫైర్ కార్యక్రమంలో విద్యార్థులు వివిధ అంశాలపై ప్రాజెక్టులను రూపొందించి ప్రదర్శించి సందర్శకులకు ప్రాజెక్టుల వివరాలను సవివరంగా వివరించారు పాఠశాలను సందర్శించిన విద్యార్థుల తల్లిదండ్రులు విద్యార్థులను అభినందించి ప్రోత్సహించారు. హై స్కూల్ కరస్పాండెంట్ మల్ల యశోద దేవి ప్రిన్సిపాల్ పీలా ఈశ్వరి దేవి ఉపాధ్యాయులు విద్యార్థులను అభినందించారు. పోటీలలో విద్యార్థులకు పాఠశాల యాజమాన్యం బహుమతులు అందజేశారు.

ఎమ్మెల్యే వాసుపల్లి సాంతి నిధులతో రోడ్లు, డ్రైనేజీలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జీవీఎంసీ 42 వార్డు రైల్వేన్యూ కాలనీ ప్రాంతంలో ఉన్న ఇందిరానగర్ కాలనీకి రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటుకు వాసుపల్లి గణేష్ కుమార్ సొంత నిధులు కేటాయించారు. ప్రజా దర్బార్‌లో అక్కడి స్థానికులు పలు మార్లు అందించిన వినతి మేరకు ఈ అభివృద్ధి పనులకు శ్రీకారం చుట్టడం జరిగిందని ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ వెల్లడించారు. బుధవారం ఉదయం 42వ వార్డు వైసిపి కార్పొరేటర్ ఆళ్ల లీలావతి, శ్రీను ఆధ్వర్యంలో జరిగిన శంకుస్థాపనకు ఆయన ముఖ్య అతిథిగా హాజరై కొబ్బరికాయ కొట్టి శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా వాసుపల్లి గణేష్ కుమార్ మాట్లాడుతూ ఇళ్కడి మురికివాడ ప్రాంతంలో ఉన్న పేదలు కష్టాలు తెలిసిన నేతగా తన వంతు రోడ్లు డ్రైనేజీలు ఏర్పాటు చేస్తున్నానన్నారు. గతంలో పెద్దలు విజయ సాయిరెడ్డి నేతృత్వంలో ఈ కాలనీ అభివృద్ధికి నాంది పడిందన్నారు. కొలనీ వాసుల అభ్యర్థన మేరకు ఇంటి పన్నులు, కానీ వన్ ప్లస్ త్రీ భవన నిర్మాణాలు చేసి డబుల్ బెడ్ రూమ్ ఫ్లాట్లు అందించడానికి సిద్ధంగా ఉన్నామన్నారు. వారి ఆలోచన మేరకు పేదలకు ఏం కావాలో అదే వైసీపీ ప్రభుత్వం చేస్తోందని తెలిపారు. పెద్దలు దృష్టికి తీసుకెళ్లి సమస్య పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. అలాగే ఈ రోడ్లు డ్రైనేజులు వసులు వారంలోగా పూర్తి చేస్తామన్నారు. కాలనీ వాసులు ఆనందం వ్యక్తం చేస్తూ వైసీపీ అంటూ నినాదాలు చేశారు. ఈ కార్యక్రమంలో 42వ వార్డు వైసిపి వార్డు సీనియర్ నాయకులు ఆళ్ల శ్రీనివాస్, జీవీఎంసీ కో ఆప్షన్ మెంబర్ షరీఫ్, స్టేట్ డైరెక్టర్ నకలభక్తుల ప్రసాద్ రావు, మాజీ కార్పొరేటర్ బులుసు జగదీష్, కొలనీ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

విశాఖ భవిష్యత్తు యాదవుల చేతిలోనే ఉంది : ప్రియాంక దండి

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): విశాఖపట్నంలో జనాభాలో అధిక శాతం యాదవులు ఉన్నారని, వారు సరైన నిర్ణయం తీసుకుంటే జిల్లా స్వరూపమే మారిపోతుంది కాంగ్రెస్ నాయకురాలు ప్రియాంక దండి అన్నారు. ప్రపంచ దేశాలలో విశాఖ నగరానికి పేరు ప్రఖ్యాతులు ఉన్నాయని, సుందర నగరంగా, ఆర్థిక రాజధానిగా, పరిశ్రమలు, ఐ.టి మరియు విద్యా కేంద్రంగా ఇంక ఎదగాల్సి ఉందని, సుదీర్ఘ తీర ప్రాంతం ఉన్న విశాఖ నగరంలో ఏపీపీ ఏధానంలో మత్స్యకార పరిశ్రమలు, మినీ టెక్ పరిశ్రమలు ఏర్పాటు చేయడం ద్వారా పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు వస్తాయని, ఒక విశాఖ నగరంలోనే సమర్థ ప్రజా ప్రతినిధులను ఎన్నుకుంటే రానున్న 10 సంవత్సరాలలో కేవలం విశాఖ నగరంలోనే సంవత్సరానికి ఒక లక్ష కోట్ల పైగా ఆదాయం ఉత్పత్తి చేయగలిగే శక్తి విశాఖకు ఉందని ప్రియాంక అన్నారు. విశాఖ భవిష్యత్తు జనాభాలో అత్యధిక శాతం ఉన్న యాదవుల మీదే ఉందని, ఈ ఎన్నికలలో యాదవులు కాంగ్రెస్‌కి అండగా ఉండాలని ఆమె కోరారు.

వైజాగ్ బీచ్‌కు కొట్టుకువచ్చిన భారీ పాము కళేబరం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): వైజాగ్ తీరానికి మంగళవారం ఓ భారీ పాము కళేబరం కొట్టుకువచ్చింది. నగర పరిధిలోని సాగర్ నగర్ బీచ్ దగ్గర్లో ఈ కళేబరం కనిపించింది. సముద్రంలో అరుదుగా కనిపించే ఈ పామును నలపాముగా వ్యవహరిస్తారని మత్స్యశాఖ అధికారులు తెలిపారు. మత్స్యకారుల వలలకు చిక్కిన పాములు తిరిగి సముద్రంలో విడిచి పెట్టే క్రమంలో ఇది చనిపోయి ఉంటుందని చెప్పారు. వలలో చిక్కుకోవడంతో భయాందోళనలకు గురై ఈ పాములు చనిపోతాయని వివరించారు. ఈ భారీ పాము కళేబరాన్ని చూసేందుకు చుట్టుపక్కల వారు గుడ్డవాని పాలెం అమ్మవార్ల ఆలయాల తీరానికి పెద్ద సంఖ్యలో చేరుకున్నారు.

ప్రశాంత ఎన్నికల నిర్వహణకు సహకరించాలి

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): రానున్న ఎన్నికలు ప్రశాంతంగా జరిగేందుకు అన్ని రాజకీయ పార్టీలు, గ్రామ ప్రజలు సహకరించాలని పరవాడ డీఎస్పీ కె.వి. సత్యనారాయణ కోరారు. మంగళవారం యలమంచిలి మండల, పట్టణ పరిధిలో గ్రామ ప్రజలు, రాజకీయ ప్రతినిధులతో ఆయన మాట్లాడుతూ ఎన్నికలు ప్రశాంతంగా జరిగేలా సహకరించాలన్నారు. పట్టణ రైల్వే స్టేషన్ వద్ద గల జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులతో మాట్లాడుతూ మైనర్లు బైక్‌లు నడిపి ప్రమాదాలకు గురవ్వకూడదని, పరీక్షలు దగ్గర పడతున్నందున ప్రశాంత వాతావరణంలో విద్యార్థులు చదువుకోవాలని, మొబైల్ ఫోన్లను చదువుకోసమే వినియోగించుకోవాలని సూచించారు. విద్యార్థినులు బాల్య వివాహాలకు స్వస్తి చెప్పి, వారి ఉజ్వల భవిష్యత్ కై పాటుపడాలన్నారు. ఈ కార్యక్రమంలో సిఐ ఎస్.కె.గఫూర్, పట్టణ ఎస్సై కె.పాపినాయుడు, రూరల్ ఎస్సై సింహాచలం, ఎమ్ ఈ ఓ 1 మీనాక్షి, పాఠశాల ఇన్‌చార్జ్ హెచ్ ఎం శ్రీనివాసు, ఉపాధ్యాయులు విశ్వేశ్వరరావు, నాగేశ్వర రావు, పి.డి. మూర్తి, విద్యార్థులు, రాజకీయ పార్టీల ప్రతినిధులు, గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

ఎ.ఎన్. బీచ్ హాస్పిటల్‌లో వివేకానంద ఆశ్రమ వాసులకు, డాక్టర్ జహీర్ అహ్మద్ ఆధ్వర్యంలో హెల్త్ చెకప్‌లు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): శ్రీ స్వామి వివేకానంద వృద్ధాశ్రమంలో ఆశ్రయం పొందుతున్న వృద్ధులకు, ఎ.ఎన్. బీచ్ హాస్పిటల్ డాక్టర్ జహీర్ అహ్మద్ గారి ఆధ్వర్యంలో హెల్త్ చెకప్‌లు నిర్వహించడం జరిగింది. స్వామి వివేకానంద ఆశ్రమ వాసులకు, ఎంతో ఆత్మీయంగా, వారి ఆరోగ్య భద్రత రీత్యా, ఎ.ఎన్. బీచ్ హాస్పిటల్‌లో డాక్టర్ జహీర్ అహ్మద్ వృద్ధులకు బి.పి. షుగర్ చెకప్‌లు, ఇ.సి.జి. హెల్త్ చెకప్‌లు చేసి, ఉచితంగా మందులను అందజేశారు. డాక్టర్ ముస్తఫా అహ్మద్ కూడా ఈ వైద్య సేవలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా డాక్టర్ జహీర్ అహ్మద్ మాట్లాడుతూ, ఎండలు ఎక్కువగా ఉంటున్నాయి అందరూ జాగ్రత్తగా ఉండాలని, సమయానికి మందులు వాడాలని, తగిన శారీరక వ్యాయామం చేయాలని, ఆహార నియమాలను పాటించాలని ఆయన సూచించారు.

జిల్లాపరిషత్ నిధుల నుండి సహాయం అందజేత

విజయనగరం: బుధవారం జిల్లా పరిషత్ చైర్మన్ వారి కార్యాలయంలో రాజాం మండలం బొద్దాం గ్రామానికి చెందిన కొరికానా శృతి, కొటారి పురం గ్రామానికి చెందిన బట్ల భవాని, గుర్ల మండలం చింతపల్లి పేట గ్రామం పట్నాన సన్యాసి నాయుడు ముగ్గురు వికలాంగులకి బ్యాటరీ బ్రై సైకిల్‌లు మరియు ఇటీవలే బొద్దాం గ్రామానికి చెందిన బండి పార్వతి విద్యుత్ షాకతో మరణించగా వారి భర్త బండి భాస్కరరావుకు జిల్లా పరిషత్ సాధారణ నిధుల నుండి 50 వేల రూపాయలు చెక్కును అందజేశారు విజయ నగరం జిల్లా పరిషత్ చైర్మన్ మరియు వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల డిప్యూటీ రీజనల్ కోఆర్డినేటర్ మజ్జి శ్రీనివాసరావు (చిన్న శ్రీను). ఈ కార్యక్రమంలో గుర్ల ఎంపీపీ ప్రతినిధి పొట్నూరు సన్యాసి నాయుడు, రాజాం వైస్ ఎంపీపీ నక్క వర్షిణి మోహన్, బొద్దాం సర్పంచ్ ప్రతినిధి నక్క శ్రీను, తదితరులు పాల్గొన్నారు.

ఆకట్టుకున్న సాయి రవీంద్ర స్కూల్ విజ్ఞాన, వైజ్ఞానిక ప్రదర్శన

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): తగరపువలస సాయి రవీంద్ర స్కూల్‌లో జాతీయ సైన్సు దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ముందుగా సైంటిస్టులు చిత్ర పటాలకి పూలతో నివాళులర్పించారు. విద్యార్థులతో చేయించిన ప్రాజెక్టులు, సైన్స్ సంబంధిత 200 నమూనాల ప్రదర్శన అందరిని అకట్టుకున్నాయి. ప్రతిభ కనబరచినిన విద్యార్థులకి కొరిస్పాండెంట్ భోగేల కృష్ణ, ప్రిన్సిపాల్ వాండ్రపి సతీష్ సర్టిఫికెట్స్, గిఫ్ట్సు అందించారు. ఈ కార్యక్రమంలో సైన్స్ టీచర్స్ ఉమా గౌరి, సౌజన్య, టీచర్స్, పేరెంట్స్ పాల్గొన్నారు.

చంద్రబాబు మాటే శిరోధార్యం

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): తెలుగుదేశం పార్టీ అధినేత చంద్రబాబు నాయుడు మాట నాకు శిరోధార్యం అని కార్యకర్తలు సంయమనం పాటించాలని మాజీ ఎమ్మెల్యే అనకాపల్లి తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్చార్జ్ పీలా గోవింద సత్యనారాయణ అన్నారు. బుధవారం గవరపాలెం సంతోషిమాత ఆలయ వద్దనున్న పార్టీ కార్యాలయంలో ఆయన కార్యకర్తల సమావేశంలో మాట్లాడేరు. ఆయన మాట్లాడుతూ చంద్రబాబు ముఖ్యమంత్రి కావడమే మన లక్ష్యమని వైసిపి రెచ్చగొట్టే ధోరణులకు ప్రభావితం కావద్దని అన్నారు. అయితే చంద్రబాబు సూచన మేరకు మార్పులు చేర్పులు జరిగే అవకాశం ఉందన్నారు. స్వయంగా ఆయన సంయమనం పాటించాలని కోరడం జరిగిందన్నారు. సైకో పాలనకు వ్యతిరేకంగా ఐదేళ్ల పోరాటం వృధా కాకుండా ప్రతి ఒక్క కార్యకర్త సిద్ధంగా ఉండాలని ఏం నిర్ణయం తీసుకున్న దానికి కట్టుబడి ఉండాలని విజ్ఞప్తి చేశారు. పొత్తు ధర్మంలో భాగంగా తీసుకున్న నిర్ణయం మేరకు కార్యకర్తల్లో ఆవేదన రావడం సహజమని అన్నారు తాను 2014లో గెలిచిన దానికన్నా మీరు చూపిన ఆదరణ జీవితంలో మర్చపోలేని సంతోషాన్ని కలిగించిందన్నారు. టికెట్టు జనసేనకు వెళ్ళిన తర్వాత చంద్రబాబును అయ్యన్నపాత్రుడును కలవడం జరిగిందన్నారు. ఆయన సూచన మేరకు పార్టీ నిర్ణయానికి కట్టుబడి ఉన్నాం అన్నారు. వైసీపీలోకి వెళ్తామని తప్పుడు ప్రచారాలు నమ్మవద్దన్నారు. నన్ను ఇబ్బంది పెట్టిన వారు ఇబ్బందులు పడ్డారని భవిష్యత్తులో కూడా అదే జరుగుతుందని ఆవేదన వ్యక్తం చేశారు. ఏది ఏమైనప్పటికి రెండు మూడు రోజులు ఆగాలన్నారు. చంద్రబాబు తీసుకున్న నిర్ణయానికి కట్టుబడి ఉందామన్నారు చంద్రబాబును ముఖ్యమంత్రి చేయడమే లక్ష్యంగా పని చేద్దామని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పచ్చికొర రాము, కర్రి వెంకట సన్యాసినాయుడు (బాబి), బొడ్డేడ జోగి నాయుడు, పెద్ద సంఖ్యలో కార్యకర్తలు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

వి.టి.టి.ఎఫ్ స్వచ్ఛంద సంస్థ వారి "ఉచిత డిజిటల్ మార్కెటింగ్" కోర్స్ ప్రారంభం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): నగరానికి చెందిన ప్రముఖ స్వచ్ఛంద సంస్థ విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ వారి ఆధ్వర్యంలో ప్రపంచ స్వచ్ఛంద సేవ సంస్థల దినోత్సవం (వరల్డ్ ఎన్‌జిఒ డే) ఫిబ్రవరి 27 సందర్భంగా సంస్థ అధినేత ప్రముఖ దర్శకుడు, జాతీయ అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ అధ్యక్షతన స్థానిక హోటల్ దసపల్లాలో అంగరంగ వైభవంగా జరిగిన కార్యక్రమంలో "బెస్ట్ హ్యూమన్రైటియన్ ఎక్సెల్స్ సేవ ఎన్‌జిఒ అవార్డు 2024" లను పలువురు ప్రముఖ స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులకు వారి సేవను గుర్తించి ఆత్మీయసత్కారం అతిథుల చేతులమీదుగా జరిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి డాక్టర్ కె.రామ మూర్తి, ఎండి, మెడికవర్ హాస్పిటల్ మాట్లాడుతు స్వచ్ఛంద సేవా సంస్థలు అన్ని ఇతరుల పెదవులపై చిరునవ్వు చూసేందుకే పనిచేస్తూ ఆనందం పొందుకున్నాయని తెలిపారు. ఆత్మీయ అతిథులు డాక్టర్ బంగారాజు, వరుణ్ హెల్త్ సెంటర్స్ మాట్లాడుతూ పేదవారికి ఆరోగ్యం కోసం చేసే ఖర్చును తగ్గిస్తూ అతి తక్కువ ధరకు ఎన్నో సేవలను అందిస్తున్నామని ఇప్పటి వరకు 250 కోట్ల రూపాయలు ఖర్చును ప్రజలు మా సేవ ద్వారా లబ్ధి పొందారని, బ్రహ్మ కుమారి రామేశ్వరి అక్క మాట్లాడుతు మనిషి చేసే సేవ ద్వారా ప్రేమ, ఆదరణ, భక్తి పెంపొందాలని, దుఃఖం పీడే మార్గం సేవ అని తెలిపారు. కుమారి దీపిక గుణుకుడు, ఫౌండర్ సీఈఓ 211 న్యూస్ ఛానల్ విజయవాడ మాట్లాడుతు సేవ ఎప్పటికీ నిస్వార్థంగా చేస్తేనే మానవ సమాజంలో గుర్తింపు ఉంటుంది అని తెలిపారు. ప్రముఖ దర్శకుడు జాతీయ స్థాయి అవార్డు గ్రహీత డాక్టర్ మణి భూషణ్ మాట్లాడుతూ స్వచ్ఛంద సేవ అనేది పారే నదీ ప్రవాహం, అది ఎప్పుడు, నిరంతరం ప్రజలలో మమేకమై ప్రయాణం చేస్తు, సాటి వారిపట్ల మానవత్వం ప్రదర్శిస్తూ ముందుకు సాగిన రోజు మన జన్మ సార్థకత అవుతుంది అని, విశాఖ ట్రావెల్ అండ్ టూరిజం ఫౌండేషన్ ఎన్నో సేవ కార్యక్రమాలతో ప్రజల్లో చైతన్యం తీసుకువస్తూ డిజిటల్ టెక్నాలజీని అందరికీ అందుబాటులో ఉంచే దిశగా ప్రణాళిక చేస్తూ "ఉచిత డిజిటల్ మార్కెటింగ్ కోర్స్" ప్రారంభం చేశామని తెలియజెసారు. ఈ కోర్సులో జాయిన్ అవ్వాలని అనుకునే వారికీ సువర్ణావకాశం కల్పిస్తున్నామని తెలిపారు, రెజిస్ట్రేషన్స్ కొరకు మరియు మరింత సమాచారాన్ని 9848418582 ద్వారా పొందవచ్చు. ఈ కార్యక్రమంలో సీఈఓ సీతారామ స్వామి, ఎడిటర్ నీరజ భూషణ్, హీరో ఆదిత్య భూషణ్, సత్య, కీరణ్మయి, కావేరి, కిషోర్ మరియు పెద్ద ఎత్తున స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు హాజరయ్యారు.

జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్ల లబ్ధి

పాడేరు, (విశాఖ సమాచారమ్): రైతు భరోసా, సున్నా వడ్డీ రాయితీ కింద జిల్లాలో 1.73 లక్షల మంది రైతులకు రూ.35.27 కోట్లు లబ్ధి చేకూరిందని జాయింట్ కలెక్టర్ భావనా వశిష్ట పేర్కొన్నారు. వరుసగా ఐదో ఏడాది వైయస్ ఆర్ రైతు భరోసా పెట్టుబడి సాయాన్ని రాష్ట్ర ముఖ్య మంత్రి వై. ఎస్. జగన్మోహన్ రెడ్డి తాడేపల్లి సి. ఎం. క్యాంపు కార్యాలయం నుండి బటన్ నొక్కి రైతుల ఖాతాలకు బుధవారం జమ చేసారు. రైతు భరోసా జమ కార్యక్రమం ప్రత్యక్ష ప్రచారాన్ని కలెక్టరేట్ నుండి వీక్షించారు. సందర్భంగా ఆమె మాట్లాడుతూ రబి 2021-22 ఆర్థిక సంవత్సరానికి 1119 మంది రైతులకు రూ.22.97 లక్షలు, ఖరీఫ్ 2022 సంవత్సరానికి సంబంధించిన 2133 మంది రైతులకు రూ.43.78 లక్షలను సున్నా వడ్డీని ప్రభుత్వం జమ చేసిందన్నారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయాధికారి ఎస్.బి. ఎస్.సంద్, జిల్లా ఉద్యానవన అధికారి రమేష్ కుమార్ రావు, సహాయ సంచాలకులు శ్రీనివాస్ వ్యవసాయాధికారులు, పలువురు రైతులు, తదితరులు పాల్గొన్నారు.

2,65,886 మందికి రూ. 53.32 కోట్ల రైతు భరోసా

36.643 మందికి 690.36 లక్షలు సున్నావడ్డీ

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లాలో 2 లక్షల 65 వేల 886 మంది రైతులకు 53కోట్ల 32లక్షలు రూపాయలు 5వ విడత వై.ఎస్.ఆర్. రైతు భరోసా అందజేసినట్లు జిల్లా కలెక్టరు రవి పట్టన్‌శెట్టి తెలిపారు. 36 వేల 643 మంది రైతులకు 6 కోట్లు, 90 లక్షల36 వేలు వై.ఎస్.ఆర్. సున్నావడ్డీ కూడా జమచేసినట్లు తెలిపారు. బుధవారం కలెక్టరు కార్యాలయంలో నిర్వహించిన కార్యక్రమంలో కలెక్టరు, ప్రభుత్వ విప్ కరణం ధర్మశ్రీ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టరు మాట్లాడుతూ గత మూడేళ్ళగా జిల్లాలో మొత్తం 2,65,886 మంది రైతులకు రైతు భరోసాగా 1,625కోట్ల 68లక్షల 60వేల రూపాయలను వారి ఖాతాలకు జమచేసినట్లు చెప్పారు. సంవత్సరానికి రూ.13,500 ల చొప్పున రైతుభరోసా, పి.యం.కిసాన్ తో కలిపి ఇస్తున్నట్లు తెలిపారు. అదేవిధంగా మహిళా రైతులు, ఎస్.సి., ఎస్.టి.,బి.సి. మైనారిటీ రైతులకు ఇచ్చే రూ.13,500లు పూర్తిగా రాష్ట్ర ప్రభుత్వమే భరిస్తున్నదని వివరించారు.

ప్రభుత్వ విప్, చోడవరం ఎమ్.ఎల్.ఏ. కరణం ధర్మశ్రీ మాట్లాడుతూ రాష్ట్రంలో రైతన్నల అభివృద్ధికి జగనన్న ప్రభుత్వం రైతు పక్షపాత ప్రభుత్వమని రైతు భరోసా కార్యక్రమంతో పాటు అనేక సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు తెలిపారు. వ్యవసాయ పెట్టుబడికి అప్పు చేయకుండా రైతు భరోసా, ప్రకృతి మూలంగా పంట నష్టం వచ్చినా కౌలుకునేందుకు సున్నావడ్డీ పథకాలు ప్రవేశపెట్టారని చెప్పారు. అంతేకాకుండా రైతుకు ఎరువులు, విత్తనాలు, క్రిమిసంహారాకాలు అందుబాటులో వుండేందుకు, పండించిన పంటను అమ్ముకునేందుకు, తగిన సలహా, సహాయాలకు ప్రతి గ్రామంలో రైతు భరోసా కేంద్రాలను ఏర్పాటు చేసినట్లు చెప్పారు. ప్రతి రైతూ ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డికి రుణపడి వున్నారని చెప్పారు. వృద్ధులకు, వితంతువులకు పించన్లు, అమ్మఒడి మొదలైన అనేక పథకాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా మన రాష్ట్రంలో సంక్షేమం పరవళ్లు తొక్కిస్తున్నారని చెప్పారు. అంతకు ముందు తాడేపల్లి నుండి ముఖ్యమంత్రి నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో కలెక్టరు, విప్, వ్యవసాయాధికారి మోహనరావు పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ అభివృద్ధి సలహా మండలి వైస్చా చిక్కాలరామారావు, జిల్లా నుండి వచ్చిన రైతులు, మహిళా రైతులు, తదితరులు పాల్గొన్నారు.

సమత కళాశాల ఏపీ టు యూపీ కిక్ బాక్సింగ్ మెన్

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): ఆంధ్రాయూనివర్సిటీ టీం కం సెలెక్షన్స్ 2024 కిక్ బాక్సింగ్ మెన్ టీంకు సమత కళాశాల ఎంబీఏ మొదటి సంవత్సరం చదువుతున్న ఎస్.గణేష్ సెలెక్ట్ అయ్యారు. దీనికి కళాశాల డీన్ విజయరవీంద్ర, సెక్రటరి రవీంద్ర, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపాల్ డాక్టర్ జి.శ్రీనివాస రావు, హెచ్ఓడీలు మాధవిలత, రమేష్, హైమ, సత్య, కోటి, ఎన్ఎస్ఎస్ పీఓ డాక్టర్ బి.రాజేష్ మరియు వ్యాయామ విభాగాధిపతి రామకృష్ణ, ఎస్.గణేష్‌కు అభినందనలు తెలిపారు.

కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో సైన్స్ డే వేడుకలు

భీమునిపట్నం, (విశాఖ సమాచారమ్): భీమునిపట్నం మండలంలోని కస్తూర్బా గాంధీ బాలిక విద్యాలయంలో సైన్స్ డే వేడుకలు నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసిన కలిపి బేగం మాట్లాడుతూ మానవ జీవితం సైన్స్‌తో ముడిపడి ఉందని, ప్రతీ ఒక్కరు సైన్స్ పట్ల సరియైన అవగాహన కలిగి ఉండాలని చెప్పారు. పబ్లిక్ పరీక్షలకు సిద్ధం అవుతున్న ఇంటర్, 10th విద్యార్థినులు ఏ మాత్రం ఒత్తిడికి గురి కాకుండా, ఏకాగ్రతతో చదివి మంచి ఫలితాలు సాధించాలని అన్నారు. విద్యాలయంలో కిచెన్ గార్డెన్, జీరో ఆవర్ ఎలక్షనిటీ పాటించడం, సందేశాత్మకమైన నాటికలు ప్రదర్శించడం మున్నగు విషయాలను గురించి సూచించారు. సైన్స్ డే సందర్భంగా నిర్వహించిన వివిధ రకాల పోటీలలో గెలుపొందిన వారికి బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ గంగా కుమారి మాట్లాడుతూ మేడమ్ చెప్పిన సూచనలు పాటిస్తాం మరియు మంచి ఫలితాలు ఇవ్వటమే మా లక్ష్యం అని చెప్పారు. ఈ కార్యక్రమంలో సిబ్బంది, విద్యార్థినులు పాల్గొన్నారు.

విద్యార్థులలో ప్రతిభ వెలికితితే శ్రీ చైతన్య లక్ష్యం

యలమంచిలి, (విశాఖ సమాచారమ్): స్థానిక శ్రీ చైతన్య పాఠశాలలో బుధవారం విద్యా వైజ్ఞానిక ప్రదర్శన (సైన్స్ డే) కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. రీజనల్ ఇన్‌చార్జ్ రమణ పాల్గొని విద్యార్థులు ప్రదర్శించిన వివిధ సైన్స్ నమూనాలను పరిశీలించి, విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ శ్రీ చైతన్య కరికులమ్ విద్యార్థులకు పాఠ్యాంశాల బోధనతో పాటు సైన్స్‌కు సంబంధించిన ప్రయోగ నమూనాలను తయారు చేయించడం ఒక కార్యక్రమంగా ఉందని, పిల్లల్లో ఉన్న సృజనాత్మక శక్తిని గ్రహించి వారిలో ఉన్న ప్రతిభను వెలికి తీయడమే శ్రీ చైతన్య విద్యా సంస్థల ప్రధాన లక్ష్యమన్నారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు తయారు చేసిన ప్రాజెక్ట్ నమూనాలను పరిశీలించి వాటిలో ఉత్తమమైన ప్రాజెక్టులకు పాఠశాల ప్రిన్సిపల్ రిషికేశ్ దాస్, అసిస్టెంట్ కోఆర్డినేటర్ వెంకటరమణ, డీన్ దత్తు, ఏఓ ప్రకాష్, అసిస్టెంట్ డీన్ శ్రీనివాసరావు, సైన్స్ ఉపాధ్యాయుల చేతుల మీదుగా బహుమతులు అందజేశారు. ప్రాజెక్టు నమూనాలను తయారు చేసిన అందరు విద్యార్థులకు కన్సోలేషన్ బహుమతులు కూడా అందజేశారు. ఈ కార్యక్రమంలో విద్యార్థులు, తల్లిదండ్రులు, పాఠశాల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సాంప్రదాయ చేతి వృత్తుల వారు పారిశ్రామికవేత్తలుగా ఎదగాలి

పాడేరు, (విశాఖ సమాచారమ్): సాంప్రదాయ చేతివృత్తులకు ఆదరణ తగ్గుతున్న నేపథ్యంలో వారి సాంస్కృతిక వారసత్వాని సంరక్షించుకోవలసిన అవసరం ఉందని పాడేరు ఐటిడిఎ ప్రాజెక్ట్ అధికారి వి. అభిషేక్ కోరారు. అందులో భాగంగా సాంప్రదాయ చేతి వృత్తులవారు పారిశ్రామికంగా ఎదగాలని పిలుపునిచ్చారు. బుధవారం ఐటిడిఎ సమావేశ మందిరంలో సూక్ష్మ, చిన్న మధ్య తరగతి ఎంటర్ ప్రైజెస్ ఆధ్వర్యంలో ప్రధానమంత్రి విశ్వకర్మ పథకంపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఏఒ మాట్లాడుతూ, సరైన శిక్షణ లేని కారణంగా కళాకారులు వారి వారి వృత్తులలో వెనుకబడి పోతున్నారని, వీరికి సరైన శిక్షణ ఇచ్చి, ప్రస్తుత అవసరాలకు తగినట్లు వస్తువులు తయారు చేయటం, తయారీ వస్తువులకు మరింత వ్యాల్యూ పెంచి, మార్కెట్ సౌకర్యం కల్పించడం ద్వారా వారిని ఆర్థికంగా ఎదిగే విధంగా తీర్చి దిద్దడమే ఏఎం విశ్వకర్మ పథకం ప్రదాన ఉద్దేశ్యం అన్నారు. గుర్తించ బడిన వడ్రంగి, కమ్మరి, కుమ్మరి, స్వర్ణ కారులు, తాపీ పనివారు, మంగలి, చాకలి, టైలరింగ్ తదితర 18 సాంప్రదాయ వృత్తులలో నిమగ్నమైన వారికి ఏఎం విశ్వకర్మ పథకం ద్వారా లబ్ది చేకూర్చుటం జరుగుతుందన్నారు. ఆయా చేతివృత్తుల వారికి సరైన శిక్షణ ఇచ్చి మొదటి దశలో లక్ష రూపాయలు, రెండవ దశలో రెండు లక్షల రూపాయలు స్వల్ప వడ్డీకి రుణాలు అందించడం జరుగుతుందన్నారు. శిక్షణా కాలంలో స్టైపెండ్‌తో పాటు టూల్‌కిట్ అందించడం జరుగుతుందని, 18 సంవత్సరాల వయసు నిండి ఆసక్తి గల 18 రంగాల సాంప్రదాయ చేతివృత్తుల వారు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏఒ కోరారు. జిల్లాలో ఇప్పటివరకు కేవలం 9,300 మంది మాత్రమె ఈ పథక కింద నమోదు చేసుకున్నారని, పాడేరు డివిజన్ పరిధిలో 5,500 మంది నమోదు చేసుకున్నారని వివరించిన ఏఒ గ్రామ సచివాలయాల ద్వారా అత్యధిక మంది నమోదు చేసుకొనే విధంగా బైతన్య పరచాలని సూచించారు. ఐతే ఈ పథకం కింద తీసుకున్న ఋణం అదే పనికి వినియోగించి ఆర్థికంగా ఎదగాలని, వేరే పనులకు వినియోగించరాదని సూచించారు. ఈ పథకం కింద నమోదు చేసుకున్న వారికి వారి పంచాయతీల పరిధిలోనే శిక్షన్ ఇవ్వటం జరుగుతుందన్నారు.

విశాఖపట్నం ఎంఎస్ఎంఇ సహాయ సంచాలకులు డివిఎస్ఆర్ మూర్తి మాట్లాడుతూ, ఏఎం విశ్వకర్మ పథకం గూర్చి అవగాహన కల్పించారు. ఈ పథకం ద్వారా లబ్ది పొందే విధానం, తదితర అంశాలపై వివరీకరించారు.

ఈ అవగాహన సదస్సులో ఎంఎస్ఎంఇ ప్రతినిధి పి.నాగ కుమార్, జిల్లా పరిశ్రమ కేంద్రం జిఎం శ్రీవాణిధర్ రామన్, ఏడి ఎం. నవీన్ కుమార్, డిఆర్డిఎ ప్రాజెక్ట్ అధికారి వి.మురళి, డివిజనల్ పంచాయతి అధికారి పిఎస్ కుమార్, పలువురు బ్యాంకర్లు, తదితరులు పాల్గొన్నారు.

జె. కె. హైస్కూల్‌లో ఘనంగా సైన్స్ దినోత్సవం

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): జాతీయ సైన్స్ దినోత్సవం సందర్భముగా ఎం.వి.పి కాలనీ జె.కె.హైస్కూల్ సెక్టార్ -7 పాఠశాల ఆవరణంలో సైన్స్ ప్రదర్శనను హైస్కూల్ విద్యార్థులు సుమారు 40 స్టాళ్లను ఏర్పాటు చేశారు. 6, 7 తరగతుల విద్యార్థులు వివిధ రకాల కాలుష్యం, వాటర్ సైకిల్, అణు పరిమాణం, నీటి వనరులు - పనితీరు గురించి రూపొందించిన నమూనాలు వాటి పని తీరు తీసుకోవలసిన జాగ్రత్తలు గూర్చి తెలియజేశారు.

7, 8, 9 తరగతుల విద్యార్థులు సౌర కుటుంబం, చంద్రయాన్, సూర్య, చంద్ర గ్రహణాలు, కిరణజన్య సంయోగ క్రియ, ఆదిత్య-l, సీటిని శుద్ధిచేయడం, కప్ప జివిత చరిత్ర, బయోడైవర్సిటీ, జంతు వర్గీకరణ, గాలి శక్తి, గాలి కాలుష్యం, కీడ్నీ వర్కింగ్, పవర్ డిస్ట్రిబ్యూషన్ మొదలగు వర్కింగ్ మోడల్ ప్రాజెక్ట్స్ చక్కగా వివరిస్తూ, మిగతా విద్యార్థులలో ఆలోచన కలుగజేసేటట్లు వివరించారు.

అణు పరిమాణం, వాటర్ సైకిల్, నీటి వనరులు గురించి ఈ ప్రదర్శనలో 4వ, 5వ తరగతి విద్యార్థులు విపులముగా వివరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రిన్సిపాల్ ఆర్.వి. జయ కుమార్ మాట్లాడుతూ ఫిజిక్స్ రంగములో రామన్ ఎఫెక్ట్ కనుగొని చరిత్ర సృష్టించిన ఫిబ్రవరి 28న జాతీయ సైన్స్ దినోత్సవంగా జరుపుకుంటున్నాం అని తెలియచేస్తూ, సైన్స్ పట్ల అవగాహన, శాస్త్రీయ విజ్ఞానం, సమాజ సమస్యల పరిష్కారానికి ఉపయోగ పడతాయిని ఆలోచనను కలుగజేసే విధానం దైనందిన జీవితములో ఎట్లా వినియోగించుకోవాలో ఈ ప్రదర్శన వల్ల తెలుసుకోవచ్చునని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కె.అనిల్ కుమార్, ఎన్.కృష్ణకుమారి మరియు టి.సాయికుమార్, కె. లక్ష్మణ్, ధన జ్యోతి, ఎస్.పద్మ, సెల్వి తదితర ఉపాధ్యాయులు పాల్గొన్నారు. విద్యార్థులు బి.దేవిశ్రీ, బి.వైష్ణవి, టి.లక్ష్మీనారాయణ, కె.వర్షిణి, కె మార్టిన్, కె.రూపాశ్రీ, కె.విజయలక్ష్మి, డి.గీతిక, నాగచైతన్య, కీర్తన, రామ్ తేజ, స్నేహ, అక్షయ మొదలగు విద్యార్థులు పాల్గొన్నారు.

ప్రీ పోల్ బాధ్యతలన్నీ వెంటనే పూర్తి చేయాలి

విజయనగరం: ఎన్నికల నిర్వహణలో సెక్టార్ అధికారుల పాత్ర అత్యంత కీలకమైనదని, నోటిఫికేషన్ విడుదల అయిన నుండి ఈవిఎంలను స్ట్రాంగ్ రూమ్‌కి తెచ్చే వరకూ బాధ్యత వహించాల్సి ఉంటుందని జిల్లా కలెక్టర్ నాగలక్ష్మి పేర్కొన్నారు. అంతే కాకుండా ప్రీ పోల్ ఏర్పాట్లన్నిటినీ నోటిఫికేషన్ రాక ముందే పూర్తి చేయాలనీ తెలిపారు. బుధవారం కలెక్టరేట్ ఆడిటోరియంలో సెక్టార్ అధికారులకు శిక్షణా కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ సెక్టార్ అధికారులతో పాటు పోలీస్ శాఖ నుండి కూడా సెక్టార్ అధికారులు ఉంటారని, వీరిద్దరి మధ్య సమన్వయంతో ప్రశాంతంగా ఎన్నికలు జరిగేలా చూడాలని అన్నారు. ప్రతి సెక్టార్ అధికారికి 10 నుండి 12 పోలింగ్ స్టేషన్ల పరిధి ఉంటుందని, వారి పరిధిలోనున్న పోలింగ్ స్టేషన్లను పోలీస్ అధికారులతో కలసి ముందే తనిఖీలు చేసుకోవాలని తెలిపారు. సెక్టార్ అధికారులకు మెజిస్టిరియల్ పవర్స్ ఉంటాయని, ప్రతి కార్యక్రమం వారి నియంత్రణలోనే జరగాలని స్పష్టం చేసారు. శిక్షణలో డూస్, డూ నాట్స్, చెక్ లిస్టు, హ్యాండ్ బుక్ ఇవ్వడం జరుగుతోందని, ప్రతి ఒక్కరు నిబంధనలన్నిటినీ చదువుకొని పాటించాలని, స్వంత నిర్ణయాలు తీసుకోకూడదని తెలిపారు.

పోలింగ్ స్టేషన్లను సిద్ధం చేయాలి

సెక్టార్ అధికారులు పోలింగ్ స్టేషన్లను సందర్శించి కనీస అవసరాలను పరిశీలించాలన్నారు. రాంపులు, ఫర్నిచర్, టాయిలెట్స్, తాగు నీటి ఏర్పాట్లు చేయాలన్నారు. బూత్ నెంబర్లను వేయాలని, బి.ఎల్.ఓ పేరు, ఫోన్ నెంబర్లను పోలింగ్ స్టేషన్ వద్ద రాయాలని తెలిపారు. ఓటర్ల కోసం నీడను ఏర్పాటు చేయాలని, క్యూ మానేజమెంట్, ప్రథమ చికిత్స ఏర్పాట్లను చేయాలనీ సూచించారు. పోల్ పెర్సెంటేజ్‌ను తెలియజేయడానికి ఇంటర్నెట్ కనెక్ట్ ఎక్కడ ఉందో గుర్తించాలని, కనెక్టివిటీ గురించి ముందే తెలియజేయాలని, లేని యెడల ఏర్పాటు చేయడం జరుగుతుందని అన్నారు. పోలింగ్ స్టేషన్ వారీగా ఎంత మంది ఓటర్లు ఉన్నారు, ఎక్సెస్ట్రాడ్ ఓట్స్ అవుట్ ఎంత, వికలాంగులు, వృద్ధులు తదితర సమాచారాన్ని కలిగి ఉండాలని అన్నారు. వికలాంగులకు, 80 ఏళ్ళు దాటిన వారు, వోటింగ్‌కు రాలేని వారి కోసం అధికారులే వాహన ఏర్పాట్లను చేయాలని తెలిపారు.

రూట్ మ్యాప్‌లను తయారు చేసుకోవాలి

సెక్టార్ అధికారులు, పోలీస్ అధికారులతో కలసి వారి పోలింగ్ స్టేషన్లకు సంబంధించి, ఏ రూట్ ఎలా ఉంది, ఏది తక్కువ దూరం వస్తుంది, ఎంత సమయం పడుతుంది తదితర అంశాలతో రూట్ మ్యాప్‌లను తయారు చేసుకొని ఇవ్వాలని తెలిపారు. ఎన్నికల రోజున అదే రూట్‌లో ఈవిఎంలు, పోలింగ్ పర్సనల్‌లను తీసుకొని షెడ్యూల్డ్ రూట్ లోనే వాహనాలు వెళ్ళాలని, ప్రతి వాహనానికి జిపిస్ అమర్చబడి ఉంటుందని అన్నారు. నోటిఫికేషన్ వెలువడిన తర్వాత కనీసం 3 సార్లు పోలింగ్ స్టేషన్లను తనిఖీ చేసి రూట్ మ్యాప్‌లను తయారు చేయవలసి ఉంటుందని స్పష్టం చేసారు. ఈ శిక్షణా కార్యక్రమంలో జే.సి కార్తీక్, డి.ఆర్.ఓ అనిత, సహాయ కలెక్టర్ వెంకట త్రివినాగ్ పాల్గొన్నారు. మెప్మా పి డి సుధాకర రావు కరదీపికలోని అంశాలను వివరించారు.

వేంపాడు హైస్కూలును రోల్ మోడల్‌గా తీసుకోవాలి

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయకరావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో జగనన్న ఆశయానికి అనుగుణంగా నాడు నేడు ద్వారా పాఠశాల ఆహ్లాదకరమైన భవనాలు నిర్మించి విద్యార్థులకు సౌకర్యాలు కలగజేయడం ఆయన ఆశయానికి అద్దంపట్టిందని ఉప ముఖ్యమంత్రి బూడి ముత్యాల నాయుడు అన్నారు. బుధవారం ఒక వివాహ వేడుకకు హాజరవుతూ మార్గ మధ్యంలో వేంపాడు హైస్కూలును ఆయన సందర్శించారు. ఆయ నకు పాఠశాల హెచ్. ఎమ్. నరశింగ రావుతో పాటు ఉపాధ్యాయులు ఘన స్వాగతం పలికారు. పాఠశాల ఆవరణ పరిశుభ్రంగా ఉండడంతో పాటు పచ్చదనం పరిఢవిల్లేలా తీర్చిదిద్దిన సిబ్బందిని అభినందించారు. నాడు నేడు ద్వారా పాఠశాలలు అభివృద్ధికి నోచుకోవడం ఒక చారిత్రాత్మక ఘట్టంగా ఆయన అభివర్ణించారు. పాఠశాల విద్యార్థులకు, జగనన్న గోరుముద్ద ద్వారా విలువైన పోషకపదార్థాలను అందించడం దేశంలోనే ఎక్కడా లేదన్నారు. విద్యార్థుల ఉన్నతికి, సర్వతో ముఖాభివృద్ధికి ఉపాధ్యాయులు కృషిచేయాలన్నారు. పాఠశాలలో సైన్స్ డే సందర్భంగా ప్రదర్శించిన వివిధ సైన్స్ ప్రయోగ పరికరాలను చూసి ఆయన మురిసిపోయారు. జగనన్న విద్యార్థుల సంక్షేమంకోసం అహర్నిశలు కృషిచేస్తున్నారని ఆయన కలలు సాకారమయ్యేలా ఉపాధ్యాయులు విద్యార్థులను తీర్చిదిద్దాలని ఆయన పేర్కొన్నారు. ఉపాధ్యాయులు విద్యార్థులు ఉన్నారు.

రైతులకు పరిహారం ఇచ్చే వరకు పనులు చేపట్టవద్దు

నక్కపల్లి, (విశాఖ సమాచారమ్): పాయక రావుపేట నియోజకవర్గం నక్కపల్లి మండలంలో వైజాగ్ చెన్నై ఇండస్ట్రియల్ కారిడార్ ఏర్పాటుకు సేకరిస్తున్న భూములలో ప్రతీ సెంటుకు, ప్రతీ చెట్టుకు పూర్తి స్థాయిలో నష్టపరిహారం, ప్రతీ నిర్వాసితుడుకు ప్యాకేజి ఇచ్చే వరకు ఏవిధమైన పనులు చేపట్టవద్దని బుచ్చి రాజు పేట కొత్తూరు నిర్వాసితులు ఏపిఐఐసి అధికారులకు స్పష్టం చేశారు. బుధవారం ఏపిఐఐసి అధికారులు బుచ్చి రాజు పేట పరిధిలో జేసిబితో భూములలో జంగిల్ క్లియరెన్స్ చేస్తుంటే విషయం తెలుసుకున్న బుచ్చి రాజు పేట, బుచ్చి రాజు పేట కొత్తూరు గ్రామాలు నిర్వాసితులు, బుచ్చి రాజు పేట గ్రామ సర్పంచ్ కాళ్ళ శ్రీనివాసరావు, ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం అనకాపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎం.అప్పలరాజులు కలిసి పనులు చేస్తున్న అధికారులను నిలదీయడం జరిగింది భూ సేకరణ సందర్భంగా అధికారులు ఇచ్చిన హామీలను అమలు చేయాలని, 18 సంవత్సరాలు నిండిన ప్రతి నిర్వాసితులకు 15లక్షలు, ఇళ్ళు కోల్పోతున్న వారికి 25 లక్షలు ప్యాకేజి చెల్లించాలని కోరారు. ప్రతీ సెంటు భూమికి, ప్రతీ చెట్టుకు నష్టపరిహారం చెల్లించాలని అప్పటి వరకు ఈ భూములలో ఏ విధమైన పనులు చేపట్టవద్దని అధికారులకు స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో బాబ్జి, ప్రసాద్, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

వైభవంగా డైట్లో జాతీయ సైన్స్ డే వేడుకలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): స్థానిక దాడి ఇన్స్టిట్యూట్ ఆఫ్ ఇంజనీరింగ్ అండ్ టెక్నాలజ బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ డిపార్ట్మెంట్ తన క్యాంపస్‌లో గొప్ప భౌతిక శాస్త్రవేత్త, నోబెల్ ప్రైజ్ అవార్డ్ గ్రహీత సర్ సివి రామన్ కనుగొన్న రామన్ ఎఫెక్ట్ యొక్క ఆవిష్కరణ జ్ఞాపకార్థం జాతీయ సైన్స్ దినోత్సవాన్ని జరుపుకుంది.

ఇన్స్టిట్యూట్ చైర్మన్ దాడి రత్నాకర్ ప్రసంగిస్తూ మానవాభివృద్ధికి సైన్స్ అండ్ టెక్నాలజ ఎంతగానో దోహద పడిందని, సైన్స్ అండ్ టెక్నాలజికి సంబంధించిన తాజా సమాచారంతో ప్రతి ఒక్కరూ అప్డేట్ కావాలన్నారు.

అనంతరం జరిగిన సభలో ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఆర్.వైకుంఠరావు మాట్లాడుతూ అత్యాధునిక సాంకేతిక ఆవిష్కరణలు, ఆవిష్కరణలతో ప్రపంచం ఎంత వేగంగా మారుతున్నదని, విద్యార్థులు ప్రపంచ విజ్ఞానాన్ని ఆవిష్కరించి సైన్స్‌లోని అపరిష్కృత రహస్యాలకు పరిష్కారం చూపాలని కోరారు.

అనంతరం బేసిక్ సైన్సెస్ అండ్ హ్యూమానిటీస్ విభాగాధిపతి డాక్టర్ పవిత్ర ప్రకృతి మాతకు మనం సృష్టించిన సమస్యలను ఎలా పరిష్కరించాలో మరియు ప్రపంచ శ్రేయస్సుకు దారితీసే స్థిరమైన అభివృద్ధి మార్గాన్ని కనుగొనడం గురించి విద్యార్థులకు తన ప్రసంగాన్ని అందించారు. చివరగా జాతీయ సైన్స్ దినోత్సవానికి సంబంధించి నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలకు ఇన్స్టిట్యూట్ ప్రిన్సిపాల్ బహుమతులు పంపిణీ చేశారు.

Sugar Free Fitearly | నడివయస్కులకు దివ్య శక్తి ఫిట్ ఎర్లీ | थकावट से सत्वर उपसमन फिट एर्ली

వివిధ వృత్తి, ఉద్యోగాలలో అలసటకు లోనై నీరసించి పోతున్నారా?

మందులు మింగలేక, చక్కెరతో కూడిన ఎనర్జీ బూస్టర్లు సేవించలేకపోతున్నారా?

దిగులు చెందకండి.

"ఫిట్ ఎర్లీ" మిమ్మల్ని నిరంతరం శక్తివంతం గాను, ఉత్సాహవంతంగాను ఉంచుతుంది.

సోయప్రోటీన్, వే ప్రోటీన్, బ్రాహ్మి, హరితకి, సీ భక్తారన్, శొంఠి, తులసి, అశ్వగంధ

తదితర హిమాలయముల నుండి సేకరించిన విశిష్ట వన మూలిక సమ్మిళితమైన "ఫిట్ ఎర్లి" విశిష్టానుభవం గల పరిశోధకులచే రూపొందించబడింది. అంతేకాక ప్రఖ్యాత వైద్యరంగ పరిశోధన శాలలో అన్ని విధములుగా పరిక్షించబడి సంతృప్తి కరమైన ఫలితాలను ప్రకటించు కోబడిన ఉపాహారం

ఆంధ్రప్రదేశ్‌లో డీలర్‌షిప్ వివరాలకు సంప్రదించండి

ఎస్.వీరభద్రరావు : సెల్: 8247526179

ఈ-మెయిల్: surampudi43@gmail.com

HERBINDO LABS PRIVATE LIMITED HEALTH AND HAPPINESS

Compli

HERBINDO LABS PVT LTD.
2-2-642/1/1/1A, Sadguru Krupa, Street No 16, Amberpet, Hyderabad - 500013, Telangana, India
E-Mail: herbindolabs@gmail.com
Mob: +91 9704885252
GSTN: 36AAECH6684G1ZA
CIN: U24100TG2018PTC127052

రైతులకు మూడో విడత వై.ఎస్.ఆర్. రైతుభరోసా సహాయం విడుదల

విజయనగరం: జిల్లాలోని రైతులకు రబీ సీజను పంటకు వై.ఎస్.ఆర్. రైతు భరోసా పథకంలో పెట్టుబడి సాయం కింద వరుసగా ఐదో ఏడాదిలో మూడో విడత సహాయాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డి బుధవారం ఆన్‌లైన్ వీడియో కాన్ఫరెన్సు ద్వారా ఆయా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమచేశారు. జిల్లాలోని 2,623,414 మంది రైతులకు రూ.52.73 కోట్ల మొత్తాన్ని బటన్ నొక్కి సీ.ఎం. జమచేశారు. అదే విధంగా సున్నా వడ్డీ పంట రుణాల పథకం కింద 46,460 మంది రైతులకు రూ. 8.894 కోట్లు బ్యాంకు ఖాతాల్లో జమచేశారు.

కలెక్టర్ కార్యాలయం నుంచి ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్ మోహన్ రెడ్డితో వర్చ్యువల్ సమావేశంలో పాల్గొన్న జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి మాట్లాడుతూ జిల్లాలో వై.ఎస్.ఆర్. రైతుభరోసా పథకం ద్వారా గత ఐదేళ్ల కాలంలో రైతులు రూ.1629.35 కోట్ల సహాయాన్ని పొందారని తెలిపారు. ఐదో ఏడాదిలోనే రూ.355.29 కోట్ల రైతు భరోసా సహాయం పొందినట్లు వివరించారు.

ఈ సందర్భంగా జిల్లాలోని గజపతి నగరం మండలం శ్రీరంగరాజపురం గ్రామానికి చెందిన రైతు వై. శ్రీనివాస రావుకు ఆన్‌లైన్ ద్వారా ముఖ్యమంత్రితో ముఖా ముఖిగా మాట్లాడే అరుదైన అవకాశం లభించింది. ఆయన తన అభిప్రాయం తెలియజేస్తూ మీతో మాట్లాడటం అనందంగా ఉందని పేర్కొంటూ తాను నాలుగు ఎకరాల్లో ప్రత్తి, మూడు ఎకరాల్లో వరి, మొక్కజొన్న పండిస్తు న్నట్లు వివరించారు. గత ప్రభుత్వ హయాంలో తాము నాణ్యమైన విత్తనాలు, ఎరువుల కోసం ఎన్నో ఇబ్బందులు పడ్డామని, పాదయాత్ర సందర్భంగా మా సమస్యలను తమకు విన్నవించుకున్నామని తెలిపారు. నాణ్యమైన విత్తనాలు దొరకక పంట దిగుబడి కూడా తగ్గిందన్నారు. రైతుభరోసా కేంద్రాల ద్వారా సకాలంలో నాణ్యమైన విత్తనాలు, ఎరువులు గ్రామంలోనే అందిస్తు రైతుకు అన్నివిధాలా అండగా నిలవడంతో రైతులంతా నేడు ఆనందంగా ఉన్నట్లు చెప్పారు. గత నాలుగున్నరేళ్ల కాలంలో తాము కరవు అనే మాట వినలేదని పేర్కొన్నారు. ఇ క్రాప్ చేయించి పంటరుణాలు మంజూరు చేయడం ద్వారా సున్నావడ్డీ ప్రయోజనం పొందగలుగు తున్నామని చెప్పారు. రైతుల పేరుతో ప్రభుత్వమే పంటల బీమా చేయించిన కారణంగా రైతులు ఎంతగానో ప్రయోజనం పొందుతున్నట్లు పేర్కొన్నారు. రైతుల నుంచి ప్రభుత్వమే నేరుగా ధాన్యం కొనుగోలు చేయడం, త్వరగా చెల్లింపులు చేయడం వల్ల రైతులు ఎంతగానో లబ్దిపొందుతున్నట్లు చెప్పారు. 78 బస్తాల ధాన్యం తాను పండించగా తన బ్యాంకు ఖాతాల్లో రూ.1.54 లక్షలు పడిందన్నారు. వ్యవసాయ పరంగా సహాయం అందించడంతో పాటు తన కుటుంబానికి అవసరమైన విద్య, వైద్య సహాయం అందించడం వల్ల తనపై ఆర్థిక భారం తగ్గిందని పేర్కొన్నారు. తన కుమారుడు, కుమార్తె విద్యాదీవెన సహాయంతో బి.డి.ఎస్., బి.టెక్ చదువుతున్నారని, తన భార్య వైద్య సహాయం కోసం వై.ఎస్.ఆర్. ఆరోగ్యశ్రీ కింద రూ.1.48 లక్షల సహాయం అందిందని చెప్పారు. భూముల సర్వే ద్వారా రైతులకు ఎంతో ప్రయోజనం కలుగుతుందన్నారు.

ఈ కార్యక్రమం అనంతరం జిల్లాలోని రైతులకు నిధుల విడుదలకు సంబంధించిన చెక్కును జిల్లాపరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాస రావు, ఎం.పి. బెల్లాన చంద్రశేఖర్, జిల్లా కలెక్టర్ ఎస్.నాగలక్ష్మి, బొబ్బిలి ఎమ్మెల్యే ఎస్.వి.చినప్పలనాయుడు, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, డి.సి.ఎం.ఎస్. ఛైర్ పర్సన్ భావన తదితరులు అందజేశారు. జిల్లా వ్యవసాయ సలహామండలి ఛైర్మన్ గేదెల వెంకటేశ్వరరావు, జాయింట్ కలెక్టర్ కె.కార్తీక్, ట్రైని అసిస్టెంట్ కలెక్టర్ బి. సహదిత్ వెంకట త్రివినాగ్, జిల్లా వ్యవసాయ అధికారి వి.టి.రామారావు, డి.డి. అన్నపూర్ణ, ఉద్యానశాఖ ఏ.డి. ఏ.వి.ఎస్.జపదగ్ని తదితరులు పాల్గొన్నారు.

జిల్లా పరిషత్ ఛైర్మన్ మజ్జి శ్రీనివాసరావు ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ రైతులకు ఇచ్చిన మాట ప్రకారం రైతుభరోసా సహాయం అందించి మాట నిలుపుకున్న ముఖ్యమంత్రి వై.ఎస్.జగన్‌కు రైతులంతా అండగా నిలవాల్సి ఉందన్నారు. ప్రభుత్వం వ్యవసాయానికి అందిస్తున్న తోడ్పాటుతో జిల్లాలో రైతాంగం నేడు సంతోషంగా వున్నారని చెప్పారు. వ్యవసాయ సలహా మండలుల ఏర్పాటు ద్వారా రైతుల నుంచి సలహాలు స్వీకరించి వారి ఆలోచనలకు తగినట్టుగా సహాయం అందిస్తోందన్నారు. రైతులు పండించిన ధాన్యం ప్రభుత్వమే కొనుగోలు చేసే పరిస్థితి గతంలో ఎన్నడూ లేదని, అటువంటిది నేడు ధాన్యం కొనుగోలు చేసిన 21 రోజుల్లోనే రైతుకు చెల్లింపులు చేసే పరిస్థితి ఏర్పడిందన్నారు. రైతులంతా ఎల్లప్పుడూ సంతోషంగా వుండాలని కోరుకునే ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్‌కు రైతుల ఆశీర్వాదం అవసరమన్నారు. యీ సమావేశంలో ఎంపి బెల్లాన చంద్రశేఖర్, ఎమ్మెల్యే ఎస్.వి.చినప్పల నాయుడు, ఎం.ఎల్.సి. సురేష్‌బాబు, డిసిఎంఎస్ ఛైర్మన్ అవనాపు భావన పాల్గొన్నారు.

ఎన్ఎడిలో అల్ ఇండియా క్రాఫ్ట్ బజార్ ప్రారంభం

22 రాష్ట్రాల వస్తువులతో హస్తకళల ప్రదర్శన
ఉత్పత్తి ధరలకే విక్రయాలు

విశాఖపట్నం, (విశాఖ సమాచారమ్): చేతి వృత్తుల కళాకారులను ప్రతీ ఒక్కరూ ప్రోత్సహించాలని జీవీఎంసీ డెప్యూటీ మేయర్ జియ్యాని శ్రీధర్ పిలుపునిచ్చారు. బుధవారం ఇక్కడ ఎన్ఎడి జంక్షన్, సుబ్రహ్మణ్యస్వామి గుడి ప్రక్కన హస్తకళలు చేనేత వస్తువులు ప్రదర్శన, ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్‌ను సింహాచలం దేవస్థానం ధర్మకర్తల మండలి సభ్యులు గంట్ల శ్రీనుబాబుతో కలిసి జియ్యాని ప్రారంభించారు. ఈ సందర్భంగా వీరు మాట్లాడుతూ నెల రోజులు పాటు ఈ బజార్ కొనసాగుతుంది అన్నారు. హస్తకళలు చేనేత వస్తువులు, ఉత్పత్తి ధరలకు విక్రయిస్తుండంటంతో వినియోగదారులను ప్రోత్సాహించవల సిన అవసరం ప్రతీ ఒక్కరికి ఉందన్నారు. ఆల్ ఇండియా క్రాఫ్ట్ బజార్ పేరుతో దేశంలోని వివిధ ప్రాంతాలలో లభ్యమయ్యే వస్తువులను ఒక చోటుకు తెచ్చి ప్రదర్శిస్తుండటం, విక్రయిస్తుండటం ఒక ప్రత్యేక కళ అన్నారు. విశాఖ నగర చుట్టు ప్రక్కల ప్రజలు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. విశాఖ ఆర్టిసియన్స్ డెవలెప్మెంట్ సొసైటీ అధ్యక్షులు మహ్మద్ నసీమ్ మాట్లాడుతూ ఈ ప్రదర్శనలో హైదరాబాద్ నుంచి ముత్యాలు, కలంకారి పెయింట్స్, మార్బుల్ బొమ్మలు, సారాన్పూర్ ఉడ్ కార్వింగ్, బ్లాక్ మెటల్పు అగరబత్తులు, ఏటి కొప్పాక బొమ్మలు, బీట్స్ జ్యూవెలరీ, కార్పెట్స్, రాజస్థాన్ బెడ్ షీట్స్, బెంగాల్ కాటన్ శారీస్, కాటన్ డ్రస్ మెటీరియల్స్, మైసూర్ రోజుడ్, టెరాకోట్, డోర్ కర్టెన్స్, దివాన్ షీట్స్, టాప్స్, కలంకారీ డ్రస్ మెటీరియల్స్, వైట్స్, బ్యాగులు, పటియాలా సూట్స్, ఒరిస్సా ఆప్షిక్ వర్క్స్, స్టోన్ ఫోటోస్, మధులని పెయింటింగ్స్, బ్యాంబూ వర్క్స్, వైట్ మెటల్, మెడిటేషన్ ఫోటోస్ ఇంకా ఎన్నో రకాల వస్తువులు ఈ ప్రదర్శనలో చోటు చేసుకున్నట్లు తెలిపారు. ఈ ప్రదర్శన ప్రతీరోజు ఉదయం 10గంటల నుండి రాత్రి 9గంటల వరకు నిర్వహించనున్నట్లు చెప్పారు. ఈ ప్రదర్శనను తిలకించి, చేతి వృత్తి కళాకారులను ప్రోత్సహిం చాలని వారు కోరారు. నిర్వాహకులు సలీంతో పాటు పలువురు ఉత్పత్తి దారులు పాల్గొన్నారు.

రోలుగుంట పోలీస్ స్టేషన్ పరిధిలోని రత్నంపేట గ్రామంలో కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్‌లో సీజ్ చేసిన వాహనాలు

అనకాపల్లి, (విశాఖ సమాచారమ్): జిల్లా ఎస్పీ కె.వి. మురళీ కృష్ణ ఆదేశాల మేరకు అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ వి.నుబ్బ రాజు ఆధ్వర్యంలో కొత్తకోట సర్కిల్ సిఐ అప్పలనాయుడు రోలు గుంట ఎస్సై సురేష్, సర్కిల్ ఎస్సైలు మరియు సిబ్బందితో రత్నంపేట గ్రామంలో కార్డెన్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించి అక్రమ నాటు సారాకు ఉపయోగించే బెల్లం పులుపు 2,300 లీటర్ల ధ్వంసం చేసి, 5 లీటర్లు నాటు సారాను స్వాధీనం చేసుకున్నారు. భారీ ఎత్తున రికార్డు లేని ద్విచక్ర వాహనాలు, ఆటోలు మరియు కారు మొత్తం 20 వాహనాలు రోలుగుంట పోలీసులు స్వాధీన పరచుకున్నారు.

ఈ సందర్భంగా అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ రత్నంపేట గ్రామస్తులతో మాట్లాడుతూ రానున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు, పటిష్ట చర్యలు తీసుకోవడంలో భాగంగా ఈ కార్డెన్ అండ్ సెర్చ్ ఆపరేషన్ నిర్వహించామని తెలిపారు. ఎన్స్ట్రెంట్ చేయడం జరుగుతుందని తెలిపారు. గ్రామస్తులు ఎటువంటి అసాంఘిక, చట్ట వ్యతిరేక కార్యక్రమాల్లో పాల్గొనరాదని తెలిపారు.

వైజాగ్ బ్రాహ్మిన్స్ వెల్ఫేర్ సొసైటీ ఆధ్వర్యంలో

భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ పి.వి. నరసింహారావు గారికి
భారతదేశ అత్యున్నత పురస్కారం "భారతరత్న" ప్రకటించిన శుభసందర్భంగా ఆయన గురించి

నాలుగు మంచి మాటలు

కార్యక్రమం నిర్వహించబడును

సమయం : తేదీ 03-03-2024 ఆదివారం ఉదయం 11గం॥ లకు
వేదిక : దర్శిని హాల్, హోటల్ దసపల్లా, సూర్యాబాగ్, విశాఖపట్నం

ముఖ్య అతిథులు

శ్రీ జి.వి.ఎల్. నరసింహారావు, పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ ఎం.వి.వి. సత్యనారాయణ, పార్లమెంట్ సభ్యులు (లోక్‌సభ)
శ్రీ యార్లగడ్డ లక్ష్మీప్రసాద్, మాజీ పార్లమెంట్ సభ్యులు (రాజ్యసభ)
శ్రీ కాణాల రామకృష్ణ, మాజీ మంత్రివర్యులు
శ్రీ జస్టిస్ డి.వి.ఎస్.ఎస్. సోమయాజులు, డిజిగ్నేటెడ్ సీనియర్ న్యాయవాది (సుప్రీంకోర్ట్)
శ్రీ గిడుగు రుద్రరాజు, మాజీ శాసనమండలి సభ్యులు
ఆచార్య జి.ఎస్.ఎస్. రాజు, కులపతి, సెంచూరియన్ విశ్వవిద్యాలయం
శ్రీ ఎస్.వి. సుభాష్, పి.వి. నరసింహారావు గారి మనుమడు
శ్రీ సీతంరాజు సుధాకర్, మాజీ చైర్మన్, ఆం.ప్ర. బ్రాహ్మణ కార్పొరేషన్
శ్రీ కె.వి. రామమూర్తి, ప్రముఖ సీనియర్ న్యాయవాది
ఆచార్య ఎ. ప్రసన్న కుమార్, విశ్రాంత రెక్టార్, ఆంధ్ర విశ్వవిద్యాలయం
శ్రీ టి.ఎస్.ఆర్. ప్రసాద్, విశ్రాంత అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్
ఆచార్య డా॥ వి. వాణి, డిప్యూటీ సూపరింటెండ్, కె.జి.హెచ్
శ్రీ ద్రోణంరాజు శ్రీవాత్సవ, ప్రముఖ రాజకీయ నాయకులు

అందరూ ఆహ్వానితులే

పి.వి. నారాయణ
కన్వీనర్
8885079999

కార్యక్రమం అనంతరం విందు

MODI 4 INDIA GVL 4 VIZAG

రిజిస్ట్రేషన్ నిర్వహించబడు స్థలం యొక్క వివరాలు

తూర్పు నియోజకవర్గంలో తేదీ: 27-02-2024 జీవీఎంసీ ప్రధానకార్యాలయం పక్కన, గ్రాండ్ మార్బుల్ గ్రౌండ్, గాజువాక జంక్షన్ దగ్గర, పెద్ద కాలువకట్ట సందు

విశాఖ దక్షిణ నియోజకవర్గంలో తేదీ: 28-02-2024 బుధవారం ప్రధానకార్యాలయం పక్కన, మధురవాడ గ్రౌండ్, మిథిలా పార్క్ దగ్గర

గాజువాక నియోజకవర్గంలో తేదీ: 29-02-2024 గిడ్డి ఈశ్వరి కాలేజ్, రామాలయం సందిట్ దగ్గర, గంగవరం బస్టాండ్

దేశాభివృద్ధికి మోడీజీ విశాఖ అభివృద్ధికి ఎంపీ జీవీఎల్

భీమిలి నియోజకవర్గంలో తేదీ: 02-03-2024 పుట్ పాత్ గ్రౌండ్, తగరపువలస బస్టాండ్ సందు

దేశాభివృద్ధికి మోడీజీ విశాఖ అభివృద్ధికి ఎంపీ జీవీఎల్

విశాఖ తూర్పు నియోజకవర్గంలో తేదీ: 03-03-2024 డి.మార్ట్.జి. గ్రౌండ్, క్రైస్తవపాలెం, పార్క్ హాస్పిటల్ పక్క

విశాఖ పశ్చిమ నియోజకవర్గంలో తేదీ: 04-03-2024 పెద్ద కాలువకట్ట మార్బుల్ గ్రౌండ్, గోపాలపట్నం సందు.

MODI 4 INDIA GVL 4 VIZAG

విశాఖపట్నంలో
ఎంపీ జీవీఎల్
చొరవతో
మొట్ట మొదటిసారిగా



వయోవృద్ధులు అందరికి చేయూత

రం సంపన్నులు సంపన్న ప్రతి ఒక్కరికి
తంత ఉపకరణాల పంపిణీ
తేదీ: 27-02-2024 నుండి 03-03-2024 వరకు

దేశాభివృద్ధికి మోడీజీ
విశాఖ అభివృద్ధికి ఎంపీ జీవీఎల్

శ్రీ జీవీఎల్ నరసింహారావు
ఎంపీ (రాజ్యసభ), విశాఖపట్నం.

శ్రీ జీవీఎల్
(గుంటుపల్లి వేంకట లక్ష్మీనరసింహారావుగారు)
విద్యావేత్తగా, క్షౌర సంపన్నుడు, ఏ సమస్యైనా అయినే రైతైన పరిష్కార మార్గం.

శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు రాజకీయ నష్టేతరులు దేవాన్నైనా సేవుస్తారాభాలు ఇంపాదించారు. ఆయన నష్టేతరా పిపుడు, నష్టేతరా ఇరిగాలు లక్ష్యత్యిస్తు టికెట్ కేంద్ర నాయకత్వం జీవీఎల్ విలువను గ్రహించి మమ్ బూందలోకి ఆహ్వానించింది. ఆయనకు రాజ్యసభలో నిర్వర్తించ కల్పించడమే కాకుండా ఉత్తరాంధ్ర జిల్లాల సమగ్ర అభివృద్ధికి టికెట్ కేటాయించి, కేంద్రమంత్రులను పంపిస్తూ కార్యాలు పనా కాలాలు అందిస్తున్నారు. సుమారు నాలుగేళ్ళుగా శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు ఉత్తరాంధ్ర సమగ్రాభివృద్ధి, పారిశ్రామిక క్రమంగా పెరిగేటట్లు, ఇతర వ్యవహారాలపైన మరికొన్నిటిని పరిశీలన జరిపి ఒక్కొక్కటిగా ప్రజల సమస్యలను పరిష్కరిస్తున్నారు.

నేటం చేసే స్టీలుకి చేయబడ్డ విశాఖ ఉక్కు, కార్మికులారా ఒకిని ప్రభుత్వ యూనిమన్యంలోనే కొనసాగించేలాను శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు చేసిన ప్రయత్నాలు సఫలమయ్యాయి. ఇకపై విశాఖ ఉక్కు, లాభాల బాటలో పయనిం పేస్తుందనడంలో సందేహం లేదు.

నానకలలో పారిశ్రామిక ప్రాంతం యంగ్రాల ప్రజలు రాజకీయం నిమిత్తంలో ఇతర ఇబ్బందులకు గురి అవుతున్నారు. గనుక ఇచేళ్ళగా ఈ సమస్యను పోగొట్టాలనే సంకల్పంతో పారిశ్రామికవేత్తలు ఇబ్బందులకోసం పోరాడి శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు పోర్టుకలవలో రూపుదాల్చేటట్లు కృషి చేస్తున్నారు.

ఎంతోకాలంగా ఉత్తరాంధ్ర తిత్తులలో నెలకుకుంటిన కుటాలైన యాచ్యాపులు, శిక్షణకేంద్రాలు, కళాలు వైశిల్పాలు మరికొన్ని కుటాలకు కేంద్రం మరుకేలేయడమనేటటు ఒకిని రిజర్వేషన్లను పోయిగుంటా పరిశీలించి ఆమోదించేలేకేటట్లూను. కనుకనుక శ్రీ జీవీఎల్ నరసింహారావు గారు పార్లమెంటులో లేనప్పుడే కాకుండా ఒకిని జాతీయలో పిరంపరగ ఏ చర్చించుకు కుటాలు కేంద్ర ప్రభుత్వాన్ని సిఫారసు చేయుచూనారు.

ఎందుకు విశాఖ ప్రజలు టీడీపీ ఎంపీ జీవీఎల్ గురించి చర్చిస్తున్నారు? ఎందుకంటే, ఎంపీ జీవీఎల్ విశాఖపట్నం అభివృద్ధికి గతంలో ఎవ్వరు చేయనంత కృషి చేస్తున్నారు.

1) విశాఖ వాసుల చిరకాల కోరిక విశాఖపట్నం నుండి వారణాసికి రెగ్యులర్ ఎక్స్‌ప్రెస్ ఎంపీ జీవీఎల్ గారి కృషితో సాధ్యమైంది.

2) ఉత్తరాంధ్రలో అనేక వెనుకబడిన కులాలకు కేంద్ర ఒబిసి (వెనుకబడిన) రిజర్వేషన్ సాధనకు ఎంపీ జీవీఎల్ చేస్తున్న ప్రయత్నాలు గతంలో ఎవరూ చేయలేదు.

3) జడీలకు అంధ్రా యూనివర్సిటీ మైదానంలో సంక్రాంతి సంబరాలను అత్యంత ఘనంగా ఎంపీ జీవీఎల్ నిర్వహించడం జరిగింది.

4) జనవరి 26న రిపబ్లిక్ డే సందర్భంగా వైజాగ్ వైజాగ్ నేచుతో విశాఖ ఉత్సవాన్ని ఎంపీ జీవీఎల్ నిర్వహించడం జరిగింది.

5) జడీలకు దివ్యాంగులకు రెండున్నర కోట్లకు పైగా విలువైన ఉచిత ఉపకరణాలను ఎంపీ జీవీఎల్ చొరవతో అందజేయడం జరిగింది.

ఇలా అనేకమైనటువంటి అభివృద్ధి మరియు సహాయక చర్యల ద్వారా విశాఖపట్నం ప్రజల శ్రేయస్సుకు కిషిని ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారు చేస్తున్న కృషి అభినందనీయం.

విశాఖపట్నంలోని అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి చేయూత ఇస్తున్న ఎంపీ జీవీఎల్ నరసింహారావు గారికి భగవదాశీర్వాదాలు.

దేశాభివృద్ధికి మోడీజీ | విశాఖ అభివృద్ధికి జీవీఎల్

VISAKHA SAMACHARAM Telugu Daily. Edited, Printed, Published & Owned by : T.Sirisha , Printed at Suryodaya Publications, VisakhaSamacharam Press Door No. 9-3-16, Pitapuram Colony, Visakhapatnam-3. Editorial Office : 9393949345, 9346363839
Hyderabad : Cell : 9030841841, Kakinada : Cell: 9949413661, Parawada : Cell: 77804 33919, Srikakulam : Cell: 70321 98574, Araku : Cell: 94401 84106,
VSP : 7981904385, 8885687610, Maddilapalem : 9966708776, Yelamanchili : 9441356676